ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY





జగన్‌ను సాగనంపాలి

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రానికి మేలు

- తాడేపల్లిగూడెంలో కొట్టును ఓడించి.. కె ట్యాక్స్‌లకు చరమగీతం పాడదాం
- ఉంగుటూరులో వాసుబాబుకు పేకాట క్లబ్‌లపై వున్న శ్రద్ధ పాలనపై లేదు
- విద్యా హబ్‌గా, మార్కెట్ హబ్‌గా గూడెం.. కార్మికుల కోసం క్యాంటీన్
- ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా సభల్లో పవన్ కల్యాణ్ హామీ





తాడేపల్లిగూడెం సభలో జనసేనాని పవన్‌తో కలిసి ఐక్యత చాటుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు, తాడేపల్లిగూడెం టీడీపీ ఇన్‌చార్జ్ వలవల బాబ్జి, బీజేపీ ఎంపీ అభ్యర్థి శ్రీనివాసవర్మ, గూడెం జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ తదితరులు

భీమవరం/తాడేపల్లిగూడెం/పెంటపాడు/గణపవరం/నిడమర్రు, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): తాడేపల్లిగూడెంలో చిన్న ఇల్లు కడితే రూ.5 లక్షలు, ఒక మోస్తరు ఇల్లు అయితే రూ.10 లక్షలు, పెద్ద భవనమైతే రూ.50 లక్షల చొప్పున కె ట్యాక్స్ కట్టాల్సిందే. ఇలా మంత్రి, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణ అవినీతికి అంతే లేదు. ఆర్టీసీ కాంప్లెక్స్ పక్కన ఒక మాల్ వద్ద రూ.1.50 కోట్లు తీసుకున్నారు. వ్యాపారులను పిండేశారు. ఆయన బంధువు ఒకాయన నన్ను కలిసినప్పుడు తన వద్దే కోటి వరకు తీసుకున్నట్టు ఆవేదన చెందాడు. ఆయనకు తరతమ భేదం లేదు. అందరు కమీషన్లు కట్టాల్సిందే. ఆయన పేరు చెబితే జనానికి ఎందుకంత భయం. ఆయనేమైనా దిగొచ్చాడా.. ప్రత్యేకత ఏమైనా ఉందా.. భయం వీడండి. మీకు అండగా ఉంటాం. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో జగన్‌ను, తాడేపల్లిగూడెంలో కొట్టును సాగనంపాల్సిందే' అంటూ జనసేనాని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. సోమవారం గణపవరం, తాడేపల్లిగూడెంలలో జరిగిన వారాహి విజయయాత్ర సభల్లో ఆయన మాట్లాడారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబుకు పేకాట క్లబులు మీద ఉన్న శ్రద్ధ పాలనపై లేదని ఎద్దేవా చేశారు. తన ఇంటి ముందు రోడ్డు వేసుకోలేని ఎమ్మెల్యే మనకేం చేస్తాడని దుయ్యబట్టాడు. ఇది పేకాట ప్రభుత్వం అని విమర్శించారు. 'తాడేపల్లిగూడెంలో ఏపీ నిట్‌ను తెచ్చిన ఘనత అప్పటి మంత్రి పైడికొండల మాణిక్యాలరావు, బొలిశెట్టి శ్రీనివాస్‌ది. వ్యాపార కేంద్రంగా ఉన్న తాడేపల్లిగూడెం నిట్ వచ్చాక విద్యా రంగంలోనూ అభివృద్ధి చెందింది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పట్టణాన్ని విద్యా హబ్‌గా తీర్చిదిద్దుతాం. ఇక్కడ వ్యాపారులు ఎక్కువ. ఇక్కడ వ్యాపార అవకాశాలు ఎక్కువ. గూడెంను మార్కెట్ హబ్‌గా తీర్చిదిద్దే బాధ్యత మాది. రవాణా రంగాన్ని ఆదుకుంటాం. భవన నిర్మాణ కార్మికులను కాపాడుకుంటాం. కార్మికుల కోసం క్యాంటీన్‌ను ఏర్పాటు చేస్తాం' అని పవన్ భరోసా ఇచ్చారు. తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్‌కు గ్లాస్ గుర్తుపైన, ఎంపీ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస్‌వర్మకు కమలం గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు.

జన ప్రభంజనం

గణపవరం సెంటర్‌లోని భీమవరం, తాడేపల్లిగూడెం, ఏలూరు రహదారుల కూడలితోపాటు గణపవరం వీధులు జనప్రభంజనంతో నిండిపోయాయి. రెండు గంటలు ఆలస్యంగా రాత్రి ఏడు గంటలకు జగన్నాథపురంలో హెలిప్యాడ్ నుంచి ఓపెన్ టాప్ కారులో బయల్దేరుతూ గణపవరం బొబ్బిలి వంతెన పైనుంచి సెంటర్‌కు ప్రజలకు అభివాదం చేస్తూ తరలి వచ్చారు. దారిలో మహిళలు పువ్వులు విరజిమ్ముతూ పవన్‌కు స్వాగతం పలికారు. గణపవరంలో సభ ముగించుకుని బయలుదేరిన పవన్‌కల్యాణ్‌కు పెంటపాడు మండలం చిలకంపాడు లాకుల వద్ద అభిమానులు ఘన స్వాగతం పలికారు. పెంటపాడు, తాడేపల్లిగూడెం ప్రాంతాలలో స్వాగతం పలికేందుకు వచ్చిన అభిమానులకు అభివాదం చేస్తూ సభాప్రాంగణం వద్దకు చేరుకున్నారు. టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్ నాగలి బహూకరించారు.

పింఛన్ రూ.4 వేలు : మంతెన

రూ.200 పింఛన్ రూ.2 వేలు చేసిన చంద్రబాబు.. ఇప్పుడు రూ.4 వేలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. రాబోయేది కూటమి ప్రభుత్వం. ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్‌కు గాజు గ్లాసుపై, ఎంపీ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాసవర్మ కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి.

పవన్ త్యాగం శ్రీరామరక్ష : శ్రీనివాసవర్మ

పవన్ త్యాగం వల్లే రాష్ట్రంలో కూటమి ఏర్పడింది. ఈ కూటమి ద్వారానే రాష్ట్రానికి మంచి జరగబోతుంది. కేంద్ర ప్రభుత్వంలో భాగం కావాలని పీఎం నరేంద్రమోదీ పవన్‌ను కోరినా తాను రాష్ట్రంలోనే ఉంటానని రాష్ట్ర ప్రజల కోసం నిలబడిన వ్యక్తి పవన్.

అవినీతి తిమింగలం కొట్టు : వలవల

తాడేపల్లిగూడెంలో చిన్న ఇల్లు కట్టుకునే యజమాని నుంచి అపార్టుమెంట్‌లు కట్టే రియల్టర్ల వరకూ అందరూ కే.టాక్స్‌తో ఇబ్బందులు పడ్డారు. చిల్లర కొట్టు సత్యనారాయణ అవినీతి తిమింగలం అని ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులపైన కేసులు పెట్టి ఇబ్బంది పెట్టారు. రాబోయే రోజుల్లో కూటమి అధికారంలోకి రావడం ఖాయం.

నిజాయితీగా పనిచేస్తా : బొలిశెట్టి

2014 నుంచి 2015 వరకు మున్సిపల్ చైర్మన్‌గా ఎక్కడా ఏ విధంగా ఒక్క రూపాయి కూడా ఆశించకుండా నిజాయితీ పని చేశాను. 2019 ఎన్నికలలో ఓటమి పాలైనా ప్రజలందరి కష్టాలలో తోడుగా నిలిచాను. రాబోయే రోజుల్లో మీకు అండగా నిలుస్తా. నిజాయితీగా పనిచేస్తా. మంత్రి కొట్టు సత్యనారాయణ అవినీతికి చరమగీతం పాడే రోజు దగ్గర పడింది.





తాడేపల్లిగూడెం, గణపవరం సభల్లో అశేష జనం

పోటీలో వీరే..!

- బరిలో మిగిలింది ఎంపీకి 21.. ఎమ్మెల్యేలకు 89 మంది
- ముగిసిన నామినేషన్ ఉపసంహరణ.. గుర్తుల కేటాయింపు

భీమవరం టౌన్, ఏప్రిల్ 29 : సార్వత్రిక ఎన్నికల సమరంలో నామినేషన్ల ఘట్టం ముగిసింది. సోమవారం ఉపసంహరణకు గడువు ముగియడంతో బరిలో నిలిచిన అభ్యర్థులను ఎన్నికల అధికారులు ప్రకటించారు. వీరికి గుర్తులను కూడా కేటాయించారు. ఈ నెల 13వ తేదీ పోలింగ్ కావడంతో ప్రచారం 11వ తేదీ సాయంత్రం ఐదు గంటలతో ప్రచారం ముగియనుంది. ప్రచార గడువు 12 రోజులే ఉండడంతో అభ్యర్థులు, పార్టీలు తమ ప్రచారాన్ని హోరెత్తించనున్నారు. రోజులు దగ్గర పడడంతోపాటు ఎండలు మండుతున్నాయి. దీంతో అభ్యర్థులు తమ ప్రచారాన్ని ఉదయం ఎనిమిది గంటలకే ప్రారంభించి మధ్యాహ్నం కొంత రెస్టు ఇచ్చి తిరిగి సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 10 గంటలలోపు ప్రచారం జరిగేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. జిల్లాలోని నరసాపురం పార్లమెంట్ స్థానంలో సోమవారం మధ్యాహ్నం మూడు గంటల వరకు ఎవరూ నామినేషన్లు ఉపసంహరించుకోకపోవడంతో పోటీలో 21 మంది అభ్యర్థులు ఉన్నట్లు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ప్రకటించారు. తెలుగు అక్షరమాల ప్రకారం బ్యాలెట్ రూపకల్పన చేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థులకు గుర్తులను కేటాయించారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నామినేషన్ల పరిశీలన అనంతరం 99 మంది మిగిలారు. సోమవారం పది మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోగా 89 మంది పోటీలో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. బరిలో నిలిచిన అభ్యర్థులు.. పార్టీలు.. గుర్తుల వివరాలు 7లో..

బరిలో నిలిచిన ఎంపీ/ఎమ్మెల్యే అభ్యర్థులు	
నరసాపురం ఎంపీ	21
1.ఆచంట	9
2.పాలకొల్లు	15
3.నరసాపురం	11
4.భీమవరం	15
5.ఉండి	13
6.తణుకు	13
7.తాడేపల్లిగూడెం	13
మొత్తం	89
ఏలూరు ఎంపీ	13
1.ఉంగుటూరు	12
2.దెందులూరు	15
3.ఏలూరు	14
4.పోలవరం	12
5.చింతలపూడి	8
6.నూజివీడు	10
7.కైకలూరు	15
మొత్తం	86

రాజీనామా చేయాల్సిందే..

- నేటి సాయంత్రం వరకు గడువు
- వలంటీర్లపై వైసీపీ ఒత్తిడి, హెచ్చరికలు



(భీమవరం-ఆంధ్రజ్యోతి) 'రాజీనామా చేయాలని ఒత్తిడి తెస్తున్నారు. ఫోన్‌లు వస్తున్నాయి. మేము రాజీనామా చేయం. సీఎం జగన్ ప్రకటించిన మేనిఫెస్టో బాగోలేదు. వలంటీర్ల కోసం కనీస ప్రస్తావన లేదు. అధికారంలోకి వచ్చేది తెలుగుదేశం పార్టీనే. మేం రాజీనామా చేయం. అంతా ఇదే అనుకుంటున్నాం' ఇది పాలకొల్లు నియోజకవర్గంలోని ఓ వలంటీర్ చెప్పిన మాట. ఇదే పరిస్థితి జిల్లాలోని చాలాచోట్ల కనిపిస్తోంది. అందుకనే రాజీనామాలకు వలంటీర్లపై వైసీపీ ఒత్తిడి తెస్తోంది. వారికి ఫోన్‌లు చేసి హెచ్చరికలు జారీ చేస్తున్నారు. రాజీనామా చేయకపోతే మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకోమంటూ సంకేతాలు పంపుతున్నారు. రాజీనామాలకు 30వ తేదీ గడువు విధించారు. దీనిపై జిల్లాలో అత్యధిక వలంటీర్లు పెద్దగా పట్టించుకోవడం లేదు. ఫోన్‌లు ఎత్తడం లేదు. జిల్లాలో 9చ200 మంది వలంటీర్లు ఉన్నారు. రాజకీయ ఒత్తిళ్లు, ప్రలోభాలతో 3,522 మంది రాజీనామా చేశారు. మిగిలిన వారంతా రాజీనామా చేయకూడదన్న నిర్ణయానికి వచ్చేశారు. అయితే గడచిన రెండు రోజుల నుంచి మంత్రులు, ఎమ్మెల్యేల నుంచి తీవ్ర ఒత్తిడి ఎదురవుతోంది. రాజీనామా చేయాలని పట్టుబడుతున్నారు. స్థానిక నాయకత్వంపై ఒత్తిడి పెంచుతోంది. తాడేపల్లిగూడెం మండలంలోని ఓ గ్రామంలో 12 మంది వలంటీర్లు తమ రాజీనామాలను స్థానిక నాయకులకు ఇచ్చారు. చంద్రబాబు వలంటీర్లకు ఇచ్చిన హామీతో వాటిని వెనక్కు తీసుకున్నారు. మళ్లీ మంత్రి నుంచి ఒత్తిడి రావడంతో అదే గ్రామంలో ఉన్న 14 మంది రాజీనామాలు సమర్పించారు. ఎంపీడీవో ఆమోదముద్ర వేశారు. ఇంతలా వైసీపీ నాయకుల నుంచి ఒత్తిడి పెరుగుతోంది. భీమవరం, ఆచంట నియోజకవర్గాల్లో అయితే రాజీమానాలు చేసిన వలంటీర్ల సేవలను అధికార పార్టీ నాయకులు ఎన్నికలకు వినియోగిస్తున్నారు. వలంటీర్లు ప్రచారాల్లో పాల్గొంటున్నారు. తాడేపల్లిగూడెంలోనూ ప్రచారంలోకి రావాలని ఒత్తిడి చేస్తున్నారు. కూటమి బలంగా ఉన్న గ్రామాల్లో వలంటీర్లే అధికార పార్టీకి అండగా ఉంటున్నారు. ఇలా సేవలందించే కొందరు వలంటీర్లకు రూ.10 వేల నుంచి రూ.20 వేల వంతున అధికార పార్టీ నేతలు ఇచ్చినట్టు సమాచారం. చంద్రబాబు భరోసాతో వలంటీర్లు ఇప్పుడు పునరాలోచనలో పడ్డారు. నెలకు రూ.10 వేల వేతనం ఇస్తామంటూ చంద్రబాబు ప్రకటించారు. అలాగే స్వయం ఉపాధి ద్వారా ఆదాయం పెంచుకునేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

ఐదేళ్లలో సర్వ నాశనం

- జగన్ పాలనపై పీసీసీ చీఫ్ షర్మిల ఫైర్
- ఎవరైతే ఏంటీ.. దోపిడీకి.. బాలరాజుకు కాకుండా భార్యకు టిక్కెట్‌పై ఆగ్రహం
- రాష్ట్రంలో ఎక్కడికక్కడ దోచేశారు
- ముంపు బాధితులను గాలికి వదిలేశారు
- అధికారంలోకి వస్తే పోలవరం పూర్తి



కొయ్యలగూడెం సభలో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

ఏలూరు/కొయ్యలగూడెం, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): 'పోలవరం ఎమ్మెల్యే ఇసుక బలరాజు అంటా. మొత్తం ఇసుక దోచేశాడట. మట్టి మాఫియా చేశాడటా? ఆయనకు చెడ్డపేరు వచ్చిందట. అందుకే ఈసారి టికెట్ ఆయన భార్యకు ఇచ్చారట. ఎవరైతే ఏంటి దోపిడీకి.. జగన్ గారు వచ్చారు, ఎన్నో హామీలు ఇచ్చారు. కాని చేసింది ఏంటి?' అంటూ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల నిప్పులు చెరిగారు. కేవలం ఈ ఐదేళ్లల్లో చెప్పింది ఒకటి, చేసింది ఒకటంటూ నిష్టూరమాడారు. పోలవరం నిర్వాసితులకు తీరని అన్యాయమే మిగిలిందని, పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసినా నిరుపేదలకు జరగాల్సింది ఇదేనా ? చేయాల్సింది ఇదేనా ? జగన్‌రెడ్డి ఎన్నో మాటలు చెప్పాడంటూ షర్మిల దుయ్యబట్టారు. ఏలూరు జిల్లా కొయ్యలగూడెంలో సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా న్యాయ్ బస్సుయాత్ర నిర్వహించారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. జగన్ పాలనకు, వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి పాలనకు పొంతన ఏమిటంటూ నిలదీశారు. రైతుల పరిహారం విషయంలోనూ మోసం చేశారని, ఏ ఒక్క విషయంలోనూ వారికి న్యాయమే జరగలేదని, కేవలం మాటలతో సరిపెట్టి హామీలకు కోటలు కట్టారని తప్పుపట్టారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో వేల కుటుంబాలు ఎన్నో త్యాగాలు చేశారు. సర్వం ధారపోశారు. వీరందరికి జగన్ ఎన్నో హామీలు ఇచ్చారు. కాని ఒక్కటి కూడా నిలబెట్టుకోలేకపోవడానికి కారణం ఏమిటని నిలదీశారు. ఎన్నికలకు ముందు ఆ తర్వాత నిర్వాసితులకు సీఎం జగన్ పదేపదే ఆశ చూపించినా ఎకరానికి రూ.10 లక్షల పరిహారాన్ని షర్మిల ప్రస్తావించారు. హామీ ఇచ్చినట్టుగానే ఒక్క ఎకరాకి అయినా రూ.10 లక్షలు ఇచ్చారా.. అంటూ నిలదీశారు. పరిహారం ఒక్కటే కాకుండా పునరావాసం విషయంలోనూ జగన్ మాట నిలబెట్టుకోలేదని వారికి కట్టి ఇస్తానన్న కాలనీలు ఎక్కడ..? అన్నింటా మోసం చేశారంటూ విరుచుకుపడ్డారు. పోలవరం ప్రధాన సమస్యగా ఆమె పదేపదే ప్రస్తావన తెస్తూ వైసీపీ ప్రభుత్వ చర్యలను నిలదీసే ప్రయత్నం చేశారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ కట్టుబడి ఉందని, తాము అధికారంలోకి వస్తే ఖచ్చితంగా నిర్మించి చూపెడతామని ప్రకటించారు. ప్రత్యేకించి ప్రాజెక్టు ముంపు బాధితులు ఇప్పటి వరకు అన్యాయానికి గురవుతూ వచ్చారని, అదే కాంగ్రెస్ వస్తే వీరందరికి పక్కాగా న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. ప్రత్యేకించి పదేళ్ల ప్రత్యేకహోదా, రాష్ట్రానికి కాంగ్రెస్ ఇస్తుందంటూ భరోసా ఇచ్చారు. రూ.2 లక్షల రుణమాఫీని రైతులకు అమలు చేస్తామని, 2.25 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతామని షర్మిల అన్నారు. ఇప్పటికే జగన్ ప్రభుత్వం పోలవరం కడతానని మోసం చేసిందని, ఈ విషయాన్ని రైతులు, అన్ని వర్గాలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగ సమస్య వెన్నాడుతుంటే డీఎస్సీకి బదులు దగా డీఎస్సీని ఇచ్చారని తప్పుబట్టారు. సిద్ధం సభలను ఎద్దేవా చేశారు. ఏం చేశాడని సిద్ధం.. సిద్ధం అంటూ ముందుకు వస్తున్నారని తప్పుబట్టారు. స్థానిక సమస్యలను ప్రధానంగా ప్రస్తావన తెచ్చారు. ఎమ్మెల్యే బాలరాజు వ్యవహారశైలిని తప్పుపట్టారు. ఆయనదంతా ఇసుక దోపిడేనని నిలదీశారు. ఆయనకు కాకుండా ఆయన భార్యకు టిక్కెట్ ఇస్తే పోలవరంలో తేడా ఏంటంటూ ప్రశ్నించారు. జరిగేది అంతా దోపిడీ కాదా? అంటూ నిలదీసినప్పుడు ప్రజలనుంచి స్పందన వచ్చింది.



షర్మిల సభకు హాజరైన జనం

షర్మిల సభకు తరలి వచ్చిన జనం

వైఎస్ షర్మిల సభకు నియోజకవర్గం నుంచి భారీగా ప్రజలు తరలివచ్చారు. గిరిజన మండలాల నుంచి గిరిజనులు, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, కమ్యూనిస్టు పార్టీల నాయకులు తరలివచ్చారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్య, పోలవరం ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వెల సృజన, చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా, కాంగ్రెస్ ఏలూరు జిల్లా అధ్యక్షుడు రాజనాల రామ్మోహన్, కాంగ్రెస్ నాయకులు దారం సత్తిరాజు, మద్దాల ప్రసాద్, ముప్పిడి చినబాబు, కూనపం రాజ రత్నం, రైతు కూలీ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, అన్ని మండలాల కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఐక్యరాజ్యసమితికి పేకేరు సర్పంచ్

- సీపీడీ సమావేశానికి హేమకుమారి ఎంపిక



ఏలూరు ఎడ్యుకేషన్, ఏప్రిల్ 29 : అమెరికాలోని న్యూయార్క్‌లో మే 3న నిర్వహించనున్న ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సామాజిక మండలి 57వ పాపులేషన్ అండ్ డెవలప్‌మెంట్ కమిషన్ (సీపీడీ) సమావేశంలో పాల్గొనే భారతదేశ బృందానికి పశ్చిమ గోదావరి జిల్లా ఇరగవరం మండలం పేకేరు గ్రామ సర్పంచ్ కునుకు హేమకుమారి ఎంపికయ్యారు. ఈ మేరకు కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ నుంచి ఆమెకు ఆహ్వానం అందింది. స్ఫూర్తిదాయక మహిళా సాధికారతపై ఆమె తన అనుభవాలను యూఎన్ సమావేశంలో పంచుకుంటారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ సమావేశానికి మన దేశం నుంచి ఏపీ, రాజస్థాన్, త్రిపుర రాష్ట్రాల నుంచి ఒక్కో మహిళా ప్రతినిధిని కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ ఎంపిక చేయగా మన రాష్ట్రం నుంచి హేమకుమారి ఎంపికయ్యారు. కాకినాడ జేఎన్‌టీయూలో 2022లో ఎంటెక్ పూర్తి చేసిన ఆమె పేకేరు గ్రామ సర్పంచ్‌గా 2021లో ఎన్నికయ్యారు. అంతకుముందు ఐదేళ్లపాటు తణుకు ముళ్ళపూడి వెంకట్రాయ మెమోరియల్ పాలిటెక్నిక్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. ప్రస్తుతం సర్పంచ్‌గా ఉంటూనే ఉమ్మడి జిల్లా సర్పంచ్‌ల చాంబరు ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు.

నేడు చంద్రబాబు దెందులూరు రాక

దెందులూరు : టీడీపీ అధినేత చంద్రబాబు మంగళవారం దెందులూరులో పర్యటించనున్నారు. మధ్యాహ్నం మూడు నుంచి సాయంత్రం ఐదు గంటల మధ్య ఎన్నికల ప్రచార సభలో మాట్లాడనున్నారు. 15 వేల మంది కార్యకర్తలు పాల్గొనే అవకాశం ఉంది. ఎన్టీఆర్ బొమ్మ సెంటర్‌లో సభాస్థలిని టీడీపీ నాయకులతో కలిసి పోలీసులు పరిశీలించారు.





కుముదవల్లిలో ఉండి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కనుమూరి రఘురామకృష్ణరాజు, ఆకివీడులో ఆయన కుమారుడు భరత్ ప్రచారం

కూటమి అభ్యర్థులను గెలిపించండి

- ఉండి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రఘురామకృష్ణరాజు

పాలకోడేరు/ఆకివీడు, ఏప్రిల్ 29 : ఉండితోపాటు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థులను గెలిపించి రాష్ట్రాభివృద్ధిలో పాలు పంచుకోవాలని ఉండి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కనుమూరి రఘురామకృష్ణరాజు అన్నారు. వేండ్ర, కుముదవల్లి, విస్సాకోడేరు గ్రామాల్లో ఎమ్మెల్యే మంతెన రామరాజుతో కలిసి రఘురామకృష్ణరాజు సోమవారం విస్తృత ప్రచారం చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంతో గ్రామాలన్నీ అభివృద్ధికి నోచుకోకుండా పోయాయని, తనను గెలిపిస్తే సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతానని అన్నారు. జనసేన ఇన్‌చార్జ్ జుత్తిగ నాగరాజు, టీడీపీ మండల అధ్యక్షులు దెందుకూరి ఠాగూర్ కోటేశ్వరరాజు, ఉండి బీసీ టీడీపీ నాయకుడు రాంబాబు, మధువర్మ, కృష్ణవర్మ, నడిపూడి అప్పారావు, ఆరేపల్లి నాగరాజు, తదితరులు ఉన్నారు.

- రాష్ట్ర భవిష్యత్‌కు ఈ ఎన్నికలు గీటురాయి : భరత్

రాష్ట్ర భవిష్యత్తుకు ఈ ఎన్నికలు గీటురాయని రఘురామ తనయుడు భరత్ అన్నారు. సోమవారం ఆయన ఆకివీడులో ఆంజనేయస్వామికి పూజలు చేసి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. తన తండ్రిని గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది పిల్లల భవిష్యత్ బాగుండాలంటే కూటమి అధికారంలోకి రావాలన్నారు. జగన్ నిర్వాకం వల్ల రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మారిందన్నారు. సరైన ప్రణాళిక, ముందుచూపు లేని జగన్ పాలనలో కంపెనీలన్నీ పక్కదారి పట్టాయన్నారు. టీడీపీ సూపర్ సిక్స్ పథకాలు ఓ అద్భుతమన్నారు. ప్రతీ పేద కుటుంబానికి కొండంత భరోసా అన్నారు. పేద వర్గాల సంక్షేమమే చంద్రబాబు ఆశయమన్నారు. ఆయన వెంట టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు ఉన్నాయి.

కోడలి హత్య.. మామ ఘాతుకం



తాడేపల్లిగూడెం రూరల్, ఏప్రిల్ 29 : తండ్రిలా చూసుకోవాల్సిన మామ పచ్చడి రోకలితో కోడలి తలపై బాది చంపేశాడు. తాడేపల్లిగూడెం మండలం జగన్నాథపురంలో ఆదివారం రాత్రి జరిగిన ఈ ఘటన వివరాలు పోలీసులు తెలిపారు. జగన్నాథపురానికి చెందిన లక్కోజు కేశవరావు రిటైర్డ్ రైల్వే ఉద్యోగి. అతని కుమారుడు శ్రీనివాసరావుకు విశాఖపట్టణంకు చెందిన నాగశ్రావణిని ఇచ్చి ఐదేళ్ల క్రితం వివాహం చేశారు. వారికి ఒక కుమార్తె జస్విత సూర్యశ్రీ, కుమారుడు రిశ్వాంత్ కుమార్. శ్రీనివాసరావు ఉపాధి నిమిత్తం రెండేళ్ల నుంచి దుబాయ్‌లోనే ఉంటున్నారు. తరచూ అత్తా కోడళ్లు గొడవపడుతూ ఉంటారని చుట్టుపక్కల వారు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం అదే గ్రామంలో బంధువుల ఇంటిలో ఫంక్షన్‌కు వెళ్లిన నాగశ్రావణి నాలుగేళ్ల కుమారుడు రిశ్వాంత్ కుమార్ వేసుకున్న వెండి మొలతాడు కనిపించకపోవడంతో ఇంట్లో గొడవ మొదలైంది. దీంతో ఇంట్లో నుంచి పెద్ద పెద్ద కేకలు వినిపించడంతో వారి ఇంటి కింద ఫ్లోర్‌లో వ్యాపారం చేసుకుంటున్న వారు పైకి వెళ్లి చూసేసరికి నాగశ్రావణి రక్తపు మడుగులో పడి ఉంది. వెంటనే 108 వాహనానికి సమాచారం అందించగా అప్పటికే నాగశ్రావణి మృతి చెందినట్టు నిర్ధారించారు. కేశవరావు కోడలు నాగశ్రావణి తలపై పచ్చడి రోకలి బండతో కొట్టినట్టు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ సురేష్ తెలిపారు. ఇంట్లో తాత, నానమ్మలు తల్లితో గొడవ పడతుండగా బిత్తరపోయిన చిన్నారులు తల్లిని రక్తపు మడుగులో చూసి కన్నీరుమున్నీరయ్యారు. రాత్రి సమయంలో ఏం జరిగిందో తెలియక బిక్కుబిక్కుమంటూ చూస్తుంటే వారిని చూసి స్థానికులు కన్నీటి పర్యంతమయ్యారు.

తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో హామీలకే రంగులేశారు. పట్టణంలో టిడ్కో ఇళ్లు పేదలకు అందిస్తామని పాదయాత్రలో జగన్ హామీ ఇచ్చారు. అధికారంలో వచ్చి ఇళ్లకు పార్టీ రంగు వేసి ప్రజలను మోసం చేశారు. మంచినీటి ప్రాజెక్ట్ నిర్మాణానికి ఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదు. హామీలు ఇచ్చిన ఎమ్మెల్యే మంత్రి అయ్యారు కానీ నియోజకవర్గంలో అంగుళం అభివృద్ధి లేదు. ప్రాజెక్ట్‌లన్నీ పెండింగ్‌లో ఉండిపోయాయి. గత ప్రభుత్వంలో చేపట్టిన ప్రభుత్వ కార్యాలయ భవన నిర్మాణాలు పూర్తి చేయలేకపోయారు. నియోజకవర్గంలో అధ్వాన రహదారులు వైసీపీ పాలనకు అద్దం పడతాయి. ఐదేళ్ల పాలనలో అవినీతి ఆరోపణలు కొండంత.. అభివృద్ధి చిటికెడంత కూడా లేదు. - తాడేపల్లిగూడెం అర్బన్




తాడేపల్లిగూడెం

రంగు మార్చారు.. అంతే!

- టిడ్కో ఇళ్ల లబ్ధిదారులను హామీలతో మోసం చేశారు
- సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం గాలికొదిలేశారు
- స్టేడియం ఊసే లేదు
- రహదారులు అధ్వానం
- గ్రామాల్లో మురుగు కంపు

టీడీపీ ప్రభుత్వం నిర్మించిన ఇళ్లు



వైసీపీ ప్రభుత్వం మార్చిన రంగులు



ఏపీ టిడ్కో ఇళ్లను ఉచితంగా ఇస్తామని పాదయాత్రలో జగన్ హామీ ఇచ్చారు. లబ్ధిదారుల బ్యాంకు రుణాలను ప్రభుత్వమే చెల్లిస్తుందని భరోసా ఇచ్చారు. అధికారంలోకి వచ్చి రంగు మార్చారు. 300 చదరపు అడుగుల ఇళ్లను మాత్రమే ఉచితంగా ఇచ్చారు. 365, 430 చదరపు అడుగుల ఇళ్ల లబ్ధిదారులకు రూ.3.65 లక్షల భారం పడింది.

నియోజకవర్గంలో అభివృద్ధి జాడ లేదు. హామీలకు రంగులు మార్చడం, ఒకే పనికి రెండు సార్లు శంకుస్థాపన చేయడం, పూర్తి చేసిన పని ఒక్కటి కూడా లేకపోవడం వైసీపీ పాలన ప్రత్యేకం. నియోజకవర్గంలో రహదారులు, డ్రెయిన్లు అధ్వానం. పట్టణ ప్రజలకు తీరని దాహార్తి.

అండర్ గ్రౌండ్ డ్రెయినేజీపై అయోమయం

అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణానికి టీడీపీ ప్రభుత్వం నిధులు కేటాయించింది. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించేలా ప్రణాళిక చేసుకున్నారు. ప్రభుత్వం మారిపోవడంతో పట్టణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు.

తాడేపల్లిగూడెం పట్టణంలో స్టేడియం నిర్మిస్తామంటూ జగన్‌మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. దానిని నిర్మించలేదు. అంతేకాదు. తెలుగుదేశం హయాంలో గణేశ్ నగర్‌వద్ద ఇండోర్ స్టేడియం నిర్మాణానికి వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. కడకట్లలో స్విమ్మింగ్ పూల్‌ను కూడా పూర్తి చేయలేకపోయారు. ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో కాంట్రాక్టర్లు చేతులెత్తేశారు.

పెంటపాడు మండలంలో అధ్వాన రహదారులు, బోడపాడులో వెంకయ్య వయ్యేరు కాలువపై వంతెన నిర్మాణంపై పాలకులు కన్నెత్తి చూడలేదు. బోడపాడు వంతెన సమస్యతో విద్యార్థుల పాట్లు చెప్పనలవి కాదు. గ్రామంలో 7వ తరగతి వరకు మాత్రమే పాఠశాల ఉంది. హైస్కూలు విద్యకు రావిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లాల్సిందే. వారికోసం గ్రామస్తులు కాలువపై బల్లకట్టు ఏర్పాటు చేసి ఒక మనిషిని పెట్టారు. తర్వాత బల్లకట్టు నడిపే వ్యక్తి మానేయడంతో ఇరువైపులా తాడు కట్టుకుని గ్రామస్తులే బల్లకట్టుపై కాలువ దాటేవారు. ఇటీవల వర్షాలకు బల్లకట్టు కూడా కొట్టుకుపోయింది. దీనితో సుమారు 6 కిలో మీటర్ల అధ్వాన పుంత దారిలో విద్యార్థులు విన్యాసాలు చేయాల్సిందే.

అధ్వానంగా రహదారులు

మండలంలో రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. ప్రధాన రహదారులు సైతం గోతులతో ప్రమాదకరంగా ఉన్నాయి. రావిపాడు, కె.పెంటపాడు, తదితర గ్రామాలలో పుంత రహదారుల అభివృద్ధికి రూ.5 కోట్లతో ప్రతిపాదనలు చేశామంటున్నా కార్యాచరణ లేదు.

గ్రామాలలో మురుగు కంపు

డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానం కావడంతో గ్రామాలు కంపు కొడుతున్నాయి. ప్రత్తిపాడు ఎస్సీ కాలనీ కొత్తపేట, మీనవల్లూరు, ఉమామహేశ్వరం ఎస్సీ కాలనీల్లో మురుగుతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్తిపాడు కొత్తపేటలో మురుగు నిలిచిపోయి దోమల వ్యాప్తితో రోగాల బారిన పడుతున్నారు.


రెండో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు కేటాయించిన చెరువు

సమ్మర్ స్టోరేజీ.. రెండుసార్లు శంకుస్థాపన

తాడేపల్లిగూడెం పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు టీడీపీ ప్రభుత్వం రెండో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌కు శ్రీకారం చుట్టింది. అంతలో ఎన్నికలు రావడంతో వైసీపీ పాలనలో మొదటికొచ్చింది. ఎమ్మెల్యే అయిన కొట్టు సత్యనారాయణ మరోసారి శంకుస్థాపన చేశారు. పనులు చేపట్టకుండా కాంట్రాక్టర్ చేతులెత్తేశాడు. కొత్త అంచనాలతో అమృత్ 2.0లో ప్రాజెక్ట్‌ను మంజూరు చేశారు. ఇటీవల రెండో సారి మళ్లీ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌కు మంత్రి కొట్టు సత్యనారాయణ శంకుస్థాపన చేశారు.

ఇళ్లేవి జగనన్నా!



ప్రతిపక్ష నాయకుడిగా పాదయాత్రలో టిడ్కో ఇళ్లు ఇస్తానన్నారు. రంగులేసి ఊరుకున్నారు. పట్టణంలో భూగర్భ డ్రెయినేజీ నిర్మిస్తామన్నారు. పట్టణ ప్రజల దాహార్తి తీర్చడానికి సమ్మర్ స్టోరేజి ట్యాంక్ నిర్మిస్తామన్నారు. ఐదేళ్లు గడిచినా వాటి ప్రస్తావనే తేలేదు. గ్రామాల్లో రహదారులు గోతులతో ప్రమాదకరంగా ఉన్నా పట్టించుకోలేదు. మురుగుతో కంపుకొడుతున్నా పట్టనట్లు పదవీ కాలం గడిపేశారు.

నెరవేరని హామీలు..

- తాడేపల్లిగూడెం పట్టణంలో స్టేడియం నిర్మిస్తామని జగన్‌మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. అమలు చేయలేదు.
- టిడ్కో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. పనులు పూర్తి చేయడకుండా కేవలం రంగులు వేసి ప్రజలను మోసం చేశారు.
- పట్టణ ప్రజల దాహార్తి తీర్చడానికి సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ నిర్మాణంపై హామీ అమలుకు ఐదేళ్లు సరిపోలేదు.
- పట్టణంలో ప్రధాన సమస్యల మురుగు. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ ప్రతిపాదనలతో కొట్టుమిట్టాడుతోంది. భూగర్భ డ్రెయినేజీ నిర్మాణం పూర్తిచేస్తామన్న పాలకులు పట్టించుకోలేదు.
- కె.పెంటపాడు - పడమర విప్పర్రు రహదారి నిర్మాణానికి మంత్రి కొట్టు సత్యనారాయణ హామీ నిలుపుకోలేదు.
- ప్రత్తిపాడు కొత్తపేటలో డ్రెయినేజీ, రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని మంత్రి కొట్టు హామీ ఇచ్చారు. నేటికీ హామీ నెరవేరలేదు.
- వెంకయ్య వయ్యేరుపై బోడపాడు వద్ద వంతెన నిర్మాణం పట్టించుకోలేదు.

సైకిల్‌పై 12 కిలో మీటర్లు



వెంకయ్య వయ్యేరు కాలువపై వంతెన లేక ఇబ్బంది పడుతున్నాం. రావిపాడు పాఠశాలకు వెళ్ళేందుకు పుంత రహదారి చుట్టూ తిరిగి ప్రతీ రోజు 12 కిలోమీటర్లు సైకిల్‌పై వెళ్లి వస్తున్నాం. వంతెన నిర్మాణం జరిగితే ఇబ్బంది ఉండదు. తొందరగా ఇంటికి చేరతాం.

ఎస్.వాసంతి, 9వ తరగతి విద్యార్థి, బోడపాడు

పుంతదారిలో భయం.. భయం..



ప్రతీ రోజు పుంత దారిలో వెళ్లి రావడం చాలా భయంగా ఉంది. దారి మధ్యలో పాములు వచ్చేస్తున్నాయి. వెలుగు ఉండగా ఇంటికి చేరుకోవాలి. లేకపోతే దారి చాలా భయంగా ఉంటుంది. ఆలస్యం అవుతుందని పాఠశాలలో ప్రత్యేక తరగతులకు కూడా హాజరు కాలేకపోతున్నాం.

ఎం.నందిని, 9వ తరగతి విదార్థిని, బోడపాడు

సైకిల్‌కు మరమ్మతులు భారం



వంతెన నిర్మిస్తామని చెబుతున్నారు కానీ పట్టించుకోవడం లేదు. రోజూ సైకిల్‌పై పాఠశాలకు వెళుతున్నాం. పుంత దారిలో రాళ్లతో సైకిల్ పంక్చర్ అవుతుంది. టైర్ పంక్చర్‌కు రూ 40 ఖర్చు అవుతోంది. ఆలస్యమైతే ఇంటి వద్ద అమ్మ, నాన్న భయపడతారు. వంతెన నిర్మించండి.. ప్లీజ్

ఎం.సూర్య, విద్యార్థి, 9వ తరగతి




కాయ్ రాజా కాయ్

ఎన్నికల ఫలితాలపై పందేలకు సై

సార్వత్రిక ఎన్నికల్లో పందేలకు తెరతీశారు. పోలింగ్‌కు రెండు వారాలు గడువుండగానే అభ్యర్థుల విజయంపై కొందరు పందేలు కడుతున్నారు. మండల స్థాయిలో మెజారిటీల నుంచి రాష్ట్రస్థాయిలో ఏ పార్టీకి మెజారిటీ వస్తుందన్న విషయంపై పందాలకు కాయ్.. రాజా.. కాయ్ అంటున్నారు. ప్రధాన పార్టీల విజయావకాశాలపై పందేలు కట్టేందుకు ఎన్‌డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు కాలు దువ్వుతున్నారు. కైకలూరు నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి విజయంపై ఒకటికి రెండు రెట్లు పందేలకు రెడీ అంటున్నారు. రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమి అధికారంలోకి వస్తుందని కూడ కూటమి తరపున పందేలకు పెద్ద సంఖ్యలో సై అంటున్నారు. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ గెలుపుపై కూడ పందాలు జరుగుతున్నాయి.

చింతలపూడి నియోజకవర్గంలో కూడా పందేల జోరు మొదలైంది. వైసీపీ మేనిఫెస్టో విడుదల చేయడంతో రెండు రోజులుగా ఆ పార్టీ జోరు తగ్గింది. ఎన్నికల్లో ఈ పందేలు కాస్త రకరకాలుగా కట్టినట్లు సమాచారం. వైసీపీ ప్రభుత్వం రాదని, శ్రీకాకుళం నుంచి కోస్తావరకు ఉన్న 101 నియోజకవర్గాల్లో 40 వైసీపీకి వస్తాయని, చింతలపూడి టీడీపీ అభ్యర్థి రోషన్‌కుమార్ గెలుపు ఖాయమని, ఏలూరు జిల్లాలో వైసీపీకి నాలుగు అసెంబ్లీ సీట్లు వస్తాయని, రాష్ట్రంలో వైసీపీకి 13 ఎంపీ సీట్లు వస్తాయని, ఈ విధంగా రకరకాలుగా ఇప్పటివరకు కోట్లు రూపాయ పందేలు సాగినట్లు సమాచారం.

- ముదినేపల్లి / చింతలపూడి



ఓటర్లను ప్రలోభపెడితే.. శిక్ష తప్పదు!

ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు.. వారి అనుచరులు.. రాజకీయ నేతలు ఎవరైనా ఓటర్లను ఇబ్బంది పెట్టినా ప్రలోభాలకు గురి చేసినా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నియమావళిని కఠినతరం చేశారు. పోటీలో ఉన్న అభ్యర్థులు గెలుపే ధ్యేయంగా ఒక పక్క ప్రచారం సాగిస్తూ మరో పక్క ప్రలోభాలకు ఎర వేయడానికి సమాయత్తం అయ్యారు. ఇలా చేయడం నేరం. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 భారత శిక్షాస్మృతి చట్టాలు క్రింద కేసులు నమోదు చేస్తారు. నేరం రుజువైతే జరిమానా తోపాటు శిక్ష తప్పదు. ప్రలోభాల కేసులు నమోదవుతాయో పరిశీలిద్దాం.

కానుకల పంపిణీ నేరం..

ఓటర్లకు ప్రలోభపెట్టే విధంగా కానుకలు పంపిణీ నేరం. అన్నదానం ఏర్పాటు చేయకూడదు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఐపీసీ 171ఇ చట్టం కింద శిక్షార్హులు. ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు అభ్యర్థులు నగదు ఇస్తారు. అక్రమ చెల్లింపులు పలు రకాలుగా చేస్తారు. దీనిపై ఐపీసీ 171 హెచ్ కింద చర్యలు ఉంటాయి. అధికారులకు లంచం రూపంలో డబ్బులు ఇచ్చినా, ఓటర్లకు డబ్బు పంపిణీ చేసినా ఐపీసీ 171 బి సెక్షన్ కింద చర్యలు తీసుకుంటారు.

రెచ్చగొట్టినా.. కించపరిచినా..

కులం, మతం పేరుతో సామాజిక వర్గాలను రెచ్చగొట్టేలా వాఖ్యలు చేస్తే చర్యలు తప్పవు. 1951 సెక్షన్121 క్రింద కేసు నమోదు చేస్తారు.

ప్రచార సమయం మీరితే..

అభ్యర్థులకు కేటాయించిన సమయాన్ని వినియోగించుకోవాలి. నిబంధన మీరి మైక్, డీజే వినియోగిస్తే ఐపీసీ 171 చట్టం కింద చర్యలు తీసుకుంటారు.

ఓటర్లను బెదిరిస్తే..

ఓటర్లను ఒత్తిడికి గురి చేయడం తీవ్ర నేరంగా పరిగణిస్తారు. ఇలా చేస్తే 175 ఐపీసీ చట్టం క్రింద కేసు నమెదు చేస్తారు.

మద్యం సరఫరా చేస్తే..

ఎన్నికలంటే డబ్బులు తరువాత గుర్తుకు వచ్చేది మద్యం.. రాజకీయ పక్షాలు మద్యం పంపిణీ చేస్తుంటాయి. నిబంధనలు ప్రకారం ఒక వ్యక్తి మూడు సీసాలు మద్యం తీసుకెళ్లడం నేరము. ఓటర్లుకు పంపిణీ చేసేందుకు భారీ మొత్తలో మద్యం రవాణా చేస్తూ పట్టుబడుతుంటారు. సెక్షన్ 34 ఎ క్రింద కేసు నమోదు చేస్తారు. దీనికి ఆరు నెలల నుంచి ఏడాది వరకు శిక్ష, ఐదు వేల నుంచి 20 వేలు వరకు జరిమానా విధించే అవకాశం.

మరికొన్ని శిక్షలు ఇలా..

- సెక్షన్ 128 ఎన్నికల విధుల్లో ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల విషయాలను రహస్యంగా ఉంచాలి. ఉల్లంఘిస్తే మూడు నెలలు శిక్ష. సెక్షన్ 129 విధుల్లో ఉన్న ఉద్యోగులు ఏ పార్టీ అభ్యర్థికి అయినా అనుకూలంగా ఉంటే నేరం.
- సెక్షన్ 130 పోలింగ్‌స్టేషన్‌కు వంద మీటర్ల దూరంలోపు ప్రచారం నిర్వహించడం, ఓటర్లను ఓటు అభ్యర్థించడం కూడా నేరమే.
- సెక్షన్ 131 పోలింగ్ స్టేషన్‌లో వ్యక్తులకు ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి ఆగ్రహం తెప్పించేలా లౌడ్‌స్పీకర్‌లు ద్వారా ప్రచారం చేయడం నిషేధం. అలాంటి దుశ్చర్యలకు పాల్పడిన వారిని అరెస్టు చేయాల్సిందే. నిందితులకు మూడు నెలలు జరిమానా లేదా శిక్ష విధించే అవకాశం ఉంది.
- సెక్షన్ 132 చట్ట విరుద్ధంగా వ్యవహరించడం అభ్యంతరకం. వివాదాస్పదంగా వ్యవహరించడం నేరం. ఈ నేరాలకు మూడు నెలలు జైలు శిక్ష.
- సెక్షన్ 133 పోలింగ్ రోజున ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తరలించడం నేరం. ఎవరైనా వాహనాలు అద్దెకు తీసుకుని తరలిస్తే వాహనం సీజ్ చేసి మూడు నెలల వరకు జైలు శిక్ష పడే వీలుంది
- సెక్షన్ 135 ఎ క్యాప్చరింగ్‌కు పాల్పడటం, పోలింగ్ కేంద్రాలను ఆక్రమించడం, ఓటర్లను కేంద్రాల్లోకి వెళ్లకుండా బెదిరించడం చేస్తే నిందుతులతోపాటు వారిని పోత్సహించిన వారికి ఐదేళ్ల జైలు శిక్ష తప్పనిసరి.
- సెక్షన్ 153 ఎ వివిధ వర్గాలు గ్రూపులు మధ్య శత్రుత్వం పెంచేలా వ్యవహరించిన శిక్ష తప్పదు.

- అత్తిలి

ఆనాటి ముచ్చట

డబ్బు.. మద్యం పంచేవారు కాదు



50 ఏళ్ల క్రితం ఎన్నికల్లో డబ్బు పంపకాలు లేవు. మద్యం పంపిణీ లేదు. సగటు పౌరుడిలో పార్టీపై అభిమానం, నాయకుడిపై నమ్మకం కొట్టొచ్చినట్లు కనిపించేది. ప్రజాస్వామ్యంపై అపార గౌరవం ఉండేది. నచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకుంటే మంచి జరుగుతుందన్న విశ్వాసం కనిపించేది. పార్టీ పిలుపుకోసం అహర్నిశలు పాటుపడే మనస్తత్వం ఎక్కువ మందిలో ఉండేది. ఆ రోజుల్లో రవాణా సదుపాయాలు లేకపోయినా ప్రచారం చేసేవారు. గెలిస్తే సంతోషం, ఓడిపోతే మలిదశలో విజయం సాధించాలనే తాపత్రయం కనిపించేది. అటువంటి కార్యకర్తలు, వారి నమ్మకాన్ని చూరగొన్న నాయకులు ప్రస్తుతం కనుమరుగయ్యారు. నాడు కట్టుబాట్లు ఉండేవి. కార్యకర్తలు కూడా కష్టపడి పనిచేసేవారు. ప్రస్తుతం ఓటరు మనస్సులు సమూలంగా మారిపోయాయి. అంతా కిరాయి వ్యవహారంగా మారిపోయింది. పార్టీలు, జెండాలు, నాయకుల ప్రసంగాలు మారుతున్నాయి. ఎన్నికల బరిలో దిగేవారు కూడా గెలిచిన తరువాత ప్రజలను పట్టించుకోవడం లేదు. అదేమంటే ఊరకనే ఓటు వేశారా? డబ్బులు తీసుకున్నారు, ఓట్లు వేశారు అని అంటున్నారు. ఈ మార్పులు ప్రజల కోసమా లేక తమ స్వార్థరాజకీయం కోసమా? ప్రజలు నమ్మకంతో ఓట్లువేసి గెలిపిస్తే వారు మాత్రం వారి నమ్మకాన్ని ఒమ్ము చేస్తున్నారు. మంచి చేసే నాయకుడిని ప్రజలకోసం పనిచేసే వ్యక్తిని ఎన్నుకోవాలి.

యిరకల సాంబశివరావు, సీనియర్ సిటిజన్, ఏలూరు

చాట్రాయి నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు


మిర్యాల పూర్ణానంద్ చిన్నం రామకోటయ్య

గతంలో ఉమ్మడి కృష్ణాజిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లాలో మారుమూల మండల కేంద్రం చాట్రాయి నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలుగా గెలుపొంది చట్ట సభలో వాణి వినిపించారు. 1952 నుంచి 2009 వరకు చాట్రాయి మండలం తిరువూరు ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గంలో ఉండేది. 1983లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థిగా మిర్యాల పూర్ణానంద్ తిరువూరు అసెంబ్లీకి పోటీ చేసి గెలుపొందారు. ఉపాధ్యాయులు మిర్యాల ప్రేమానంద్ దంపతుల కుమారుడైన పూర్ణనంద్ డిగ్రీ వరకు చదివి రాజకీయాలలోకి వచ్చి మొదటి ప్రయత్నంలోనే విజేతగా నిలిచారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా కూడా పూర్ణానంద్ పనిచేశారు. 2009 నియోజకవర్గాల పునర్విభజనలో చాట్రాయి మండలం నూజివీడు జనరల్ స్థానం పరిధిలోకి వచ్చిన తర్వాత జరిగిన ఎన్నికల్లో చిన్నం రామకోటయ్య టీడీపీ అభ్యర్థిగా నూజివీడు అసెంబ్లీకి పోటీచేసి గెలుపొందారు. సామాన్య వ్యాపార కుటుంబం చిన్నం సుబ్బారావు, లక్ష్మీసరోజిని దంపతుల పెద్ద కుమారుడైన రామకోటయ్య ఇంజినీరింగ్ చదివి, చాలా కాలం హైదరాబాద్ అర్బన్ డవలప్‌మెంట్ సంస్థ(హుడా)లో వివిద స్థాయిలో ఉద్యోగం చేశారు. తరువాత ఉద్యోగానికి రాజీనామా చేసి రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తూ రాజకీయాలలోకి వచ్చి మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించారు. పూర్ణానంద్, రామకోటయ్య చాట్రాయి గ్రామ, మండల అభివృద్ధికి తమ వంతు కృషి చేశారు. - చాట్రాయి

గుర్తులు ఎలా వచ్చాయంటే..



ఎన్నికల్లో అభ్యర్థులకు గుర్తులు ఎందుకిస్తారో తెలుసా..? 1952లో తొలి ఎన్నికల నాటికి అక్షరాస్యత 16 శాతం మాత్రమే. ఓటర్లు బ్యాలెట్ పేపర్‌లో అభ్యర్థుల పేర్లు గుర్తించడం కష్టమైంది. అనంతరం జరిగిన ఎన్నికల్లో ఓటర్లు సులభంగా గుర్తించేందుకు వీలుగా బ్యాలెట్ పేపర్‌లో అభ్యర్థుల పేర్లతోపాటు ఎన్నికల గుర్తులను ముద్రించాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. ప్రముఖ చిత్రకారుడు ఎంఎస్.సేఠీతో పెన్సిల్ చిత్రాలను గీయించి బ్యాలెట్ పేపర్‌లో ఉపయోగించారు. అలా గుర్తులు రూపొందాయి. ఎన్నికల కమిషన్ గుర్తింపు పొందిన జాతీయ, ప్రాంతీయ పార్టీలకు వారు ఎంచుకున్న గుర్తులను కేటాయించింది. కొన్ని పార్టీలకు శాశ్వత గుర్తులు వచ్చాయి. రిజిష్టర్ పార్టీలకు, స్వతంత్ర అభ్యర్థులకు ఫ్రీ సింబల్స్ కేటాయిస్తున్నారు. - ముదినేపల్లి

2 గంటల ప్రచారం.. రూ.200




ఎన్నికల ప్రచారం కొందరికి చిన్నపాటి ఉపాధిని ఇస్తోంది. 2 గంటల ప్రచారానికి వెళితే రూ.200 ఇస్తారని ప్రధాన పార్టీల అనుచరులు ఖాళీగా ఉన్న జనాలను తీసుకువెళుతున్నారు. వేసవికాలం కాబట్టి సాయంత్రం 2 గంటలు వచ్చి నాతో తిరగండి.. మీరు చేయాల్సింది ఏం లేదు. ఓట్లు అభ్యర్థించడానికి వెళుతున్న అభ్యర్థి కూడా ఉండడమే అని ఖాళీగా ఉన్న జనానికి చెప్పి తీసుకెళుతున్నారు. తనకు అంగబలం ఉన్నట్లు చూపించుకునేందుకే అభ్యర్థులు వారిని తీసుకు వెళుతున్నారు. ఏదో రెండు గంటలు అలా గడిచిపోతుంది. పోటీలో ఉన్న అభ్యర్థి నా వెనుక ఇంతమంది ఉన్నారని చెప్పుకునేందుకు పాకులాడుతున్నారు. ఏదైతేనే అలా 2 గంటలు వెళితే రూ.200 వస్తాయి కదా అని ఇంట్లో భార్య, భర్త, పిల్లలు సైతం ప్రచారానికి వెళ్లడం, ఆ పూటకు నేతలకు జై కొట్టడం, రూ.200 తెచ్చుకోవడం. తాత్కాలిక ఉపాధి.

గ్రామంలో రబీ సీజన్ పూర్తికావడంతో వ్యవసాయ పనులు లేక ఎండలో ఉపాధి పనులకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్న వారికి ఇదొక అవకాశం. దీంతో రోజూ ఎవరు పిలుస్తారా? అని ఎదురు చూడడం జరుగుతుంది. ఒకరోజుకు ప్రచారం వస్తే ఆ పూట ఆనందంగా గడిపే పరిస్థితి ప్రస్తుతం ఉంది. ఈ ప్రచారం కడుపు నింపడంతో సంతోష పడుతూ సాయంత్రం వేళ నేతలకు జై కొడుతున్నారు.

- ఏలూరు రూరల్


బంధుమిత్రుల ప్రచారం



సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థుల కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు సైతం ప్రచారం చేస్తున్నారు. భర్త కోసం భార్య ప్రచారం చేయడం సాధారణంగా కనిపిస్తుంది. ఈ ఎన్నికల్లో ఎక్కడెక్కడో ఉన్న బంధువులు కూడ ప్రచారానికి దిగేశారు. ప్రధాన పార్టీల అభ్యర్థుల తరపున వారి భార్యలు, కుమారులు, కోడళ్లు, సమీప చుట్టరికం ఉన్న వాళ్లు ప్రచారంలో నడుం బిగించారు. భార్య ఒక బృందం, కోడలు మరొక బృందం, కుమారులు ఇంకో బృందంగా ఏర్పడి స్థానిక నాయకులతో కలసి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఐదేళ్లకోసారి ఆయన్ని గట్టెక్కించేందుకు.. పతి గెలుపే సతి ధర్మంగా శ్రమిస్తున్న ఆ ధర్మపత్నికి కూడ ఎన్నికలు సవాల్‌గా మారాయి.

- ముదినేపల్లి

స్లిప్ కావాలా నాయనా...



ఎన్నికల స్లిప్‌ల కోసం ఎన్నికల కమిషన్ సులభ పద్ధతిని ప్రవేశపెట్టింది. మీ దగ్గర ఫోన్ ఉంటే చాలు.. కేవలం 15 సెకన్లలో మీకు ఎలక్షన్ బూత్ స్లిప్ ప్రత్యక్షమవుతుంది. స్లిప్ కవాలంటే ఈసీఐ అని టైప్ చేసి స్పేస్ ఇచ్చి మీ ఓటరు ఐడీ నంబరు టైప్ చేసి 1950కు ఎస్ఎమ్ఎస్ చేయాలి. మీ ఫోన్‌కు మీ ఎలక్షన్ బూత్ స్లిప్ వస్తుంది.

-ద్వారకా తిరుమల

బరిలో నిలిచింది వీరే..

నామినేషన్ ఉపసంహరణ గట్టం సోమవారంతో ముగిసింది. వచ్చే నెల 13న జరిగే పోలింగ్‌లో పార్టీల పరంగా, స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచే వారెవరో లెక్క తేలింది. బరిలో ఉన్న అభ్యర్థులకు కొన్ని ఎన్నికల అధికారులు గుర్తులు కేటాయిం చారు. చాలాచోట్ల పూర్తి వివరాలు అందించలేదు. అందుబాటులో వున్న వివరాల మేరకు..



ఏలూరు (పార్లమెంట్) : 13 మంది

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.కారుమూరి సునీల్ కుమార్	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
2.కావూలి లావణ్య	కాంగ్రెస్	హస్తం
3.నిట్టా అఖిల్ ధరణీపాల్	బీఎస్పీ	ఏనుగు
4.పుట్టా మహేష్‌కుమార్	టీడీపీ	సైకిల్
5.అజయ్‌బాబు బోడా	నవరంగ్ కాంగ్రెస్ పార్టీ	----
6.గొడుగుపాటి వీరరాఘవులు	పిరమిడ్ పార్టీ	----
7.బైరబోయిన మాల్యాద్రి	భారత చైతన్య యువజన పార్టీ	
8.మెండెం సంతోష్‌కుమార్	లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ	
9.రాజేశ్వరరావు కొంద్రు	భారతీయ జవాన్ కిసాన్ పార్టీ	
10.రుద్రపాక రత్నరావు	ఆంధ్రరాష్ట్ర ప్రజాసమితి	
11.అగస్టీన్ కొమ్మిన	స్వతంత్ర	
12.జీవదేవదయాకర్ కండవల్లి	స్వతంత్ర	
13.బొకినాల కోటేశ్వరరావు	స్వతంత్ర	

ఏలూరు : 14

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.ఆళ్ళకాశీకృష్ణ శ్రీనివాస్	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
2.రతన్‌కాంత్ అందుగుల	బీఎస్పీ	ఏనుగు
3.రాధాకృష్ణయ్య బడేటి	టీడీపీ	సైకిల్
4.అల్లూరి సత్యనారాయణరాజు	పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా	
5.జోషిల ములగాల	జైభారత్ నేషనల్ పార్టీ	
6.బండి వెంకటేశ్వరరావు	సీపీఐ	
7.మత్తే బాబి	రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా	
8.షేక్ హుస్సేన్	రిఫార్మ్స్ పార్టీ ఆఫ్ ఇండియా	
9.జిల్లెలమూడి మహేశ్వరరావు	స్వతంత్ర	
10.తులసీరాం పోలిశెట్టి	స్వతంత్ర	
11.నల్లమెల్లి ప్రసన్నకుమార్	స్వతంత్ర	
12.పిట్టా ధనుంజయకుమార్	స్వతంత్ర	
13.మచ్చా పెదముసలనాయుడు	స్వతంత్ర	
14.రాజనాల శ్రీనివాసరావు	స్వతంత్ర	

ఉంగుటూరు :12

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.పాతపాటి హరి కుమారరాజు	కాంగ్రెస్	హస్తం
2.పుప్పాల శ్రీనివాసరావు	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3.బుంగా ఏసు	బీఎస్పీ	ఏనుగు
4.పత్సమట్ల ధర్మరాజు	జనసేన	గాజుగ్లాసు
5.పెద్దపూడి ధర్మరాజు	జాతీయ జనసేన పార్టీ	--
6.పెరుమాళ్ల మురళీకృష్ణ	పిరమిడ్ పార్టీ	--
7.పొట్ల ధర్మరాజు	నవరంగ్ కాంగ్రెస్ పార్టీ	
8.నల్లమిల్లి శంకరరావు	స్వతంత్ర	
9.నేకూరి ఆశీర్వాదం	స్వతంత్ర	కరంట్ స్తంభం
10.పుట్టా కుమార్	స్వతంత్ర	చెరకు రైతు
11.పుప్పాల శ్రీనివాసరావు	స్వతంత్ర	రబ్బరు స్టాంపు
12.బాతు నాగేశ్వరరావు	స్వతంత్ర	కత్తెర

దెందులూరు : 15

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.కొఠారు అబ్బయ్యచౌదరి	వైసీపీ	ఫ్యాను
2.ఆలపాటి నరసింహమూర్తి	కాంగ్రెస్	హస్తం
3.చింతమనేని ప్రభాకర్	టీడీపీ	సైకిల్
4.నేతల రమేష్‌బాబు	బీఎస్పీ	ఏనుగు
5.చిలుకూరి ప్రభాకరరావు	జాతీయ జనసేన పార్టీ	పెన్ స్టాండ్
6.ఆముదాలపల్లి ప్రసాద్	పిరమిడ్ పార్టీ	పిల్లనగ్రోవి
7.ఎ.అశోక్‌చౌదరి	స్వతంత్ర	ఏడు రేకల కలం పాళి
8.అలగా రవికుమార్	స్వతంత్ర	ఈల
9.కొనకళ్ళ శ్రీనివాసరావు	స్వతంత్ర	యాపిల్
10.చెరుకూరి శ్రీరామమూర్తి	స్వతంత్ర	బకెట్
11.శివరామ వరప్రసాద్ పెరిశెట్టి	స్వతంత్ర	ఐస్‌క్రీమ్
12.నూతి నాగరాజు	స్వతంత్ర	కొబ్బరిచెట్టు
13.నూతి రవీంద్ర	స్వతంత్ర	విద్యుత్ స్థంభం
14.పచ్చిగోళ్ళ జాన్ ధర్మరాజు	స్వతంత్ర	క్రికెట్ బ్యాట్
15.పల్లి రమేష్	స్వతంత్ర	గ్లాస్

చింతలపూడి : 8

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.సొంగా రోషన్‌కుమార్	టీడీపీ	సైకిల్
2.కంభం విజయ్‌రాజు	వైసీపీ	ఫ్యాన్
3. ఉన్నమట్ల రాకాడా ఎలీజా	కాంగ్రెస్	హస్తం
4. లక్కపాం వెంకట చైతన్య	బీఎస్పీ	ఏనుగు
5. మొవ్వల ఎస్తేరు రాణి	స్వతంత్ర	గ్లాసు
6. కలపాల ప్రసాద్	స్వతంత్ర	గ్యాస్టౌవ్
7. తొర్లపాటి శ్రీనివాసరావు	స్వతంత్ర	టీవీ రిమోట్
8. పచ్చిగుళ్ళ జాన్‌ధర్మరాజు	స్వతంత్ర	బ్యాట్

పోలవరం : 12

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1. చిర్రి బాలరాజు	జనసేన	గాజు గ్లాసు
2. తెల్లం రాజ్యలక్ష్మీ	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3.దువ్వెల సృజన	కాంగ్రెస్	హస్తం
4. మడకం వెంకటేశ్వరావు	గోండ్వాన దండకారణ్య పార్టీ	
5.సరియం రామ్మోహన్	సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ	
6. మొడియం శ్రీనివాసరావు	భారత ఆదివాసీ పార్టీ	
7.మడకం వెంకటేశ్వరావు	బహుజన సమాజ పార్టీ	
8.మంగమ్మ	యువతరం పార్టీ	
9.సరియం సూరమ్మ	స్వతంత్ర	
10.బాడిస బుజ్జిదొర	స్వతంత్ర	
11. కాక కృష్ణ	స్వతంత్ర	
12. మొడియం సూర్యచంద్రరావు	స్వతంత్ర	

నూజివీడు : 10

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1. కొలుసు పార్థసారథి	టీడీపీ	సైకిల్
2. సి.వెంకటేష్	బీఎస్పీ	ఏనుగు
3. మరీదు కృష్ణ	కాంగ్రెస్	హస్తం
4.మేకా వెంకటప్రతాప్ అప్పారావు	వైసీపీ	ఫ్యాన్
5. పాము రవీంద్ర	ఆర్‌పీఐ	కరెంటుస్తంభం
6. ఎస్.ఎస్.పి చంద్రరావు	స్వతంత్ర	పెన్‌స్టాండ్
7. ఆముదాల ఇస్సాకు	స్వతంత్ర	టార్చ్‌లైట్
8. కొలుసు కమలలక్ష్మి	స్వతంత్ర	హ్యాంగర్
9. బోట్ల శివసత్యనారాయణ	స్వతంత్ర	ల్యాప్‌టాప్
10. మందలపు శ్రీనివాసరావు	స్వతంత్ర	ఓడ

కైకలూరు : 15

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.కామినేని శ్రీనివాస్	బీజేపీ	కమలం
2.దూలం నాగేశ్వరరావు	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3.నాగేశ్వరరావ మన్నేపల్లి	బీఎస్పీ	ఏనుగు
4.బొడ్డు నోబుల్	కాంగ్రెస్	హస్తం
5.కమతం నిరీక్షణరావు	భారత చైతన్య యోజన పార్టీ	గన్‌కిసాన్
6.గొంతువులుగు సతీష్‌కుమార్	జైభీమ్ రావ్	కోటు
7.లావేటీ వీరశివాజీ	ఆల్ ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్	సింహం
8.అనుమోలు సోమేశ్వరరావు	స్వతంత్ర	డైమెండ్
9.కొప్పుల విజయబాబు	స్వతంత్ర	హెల్మెట్
10.కోటి శ్రీనివాసరావు	స్వతంత్ర	రింగ్
11.గణేష్ బాలి	స్వతంత్ర	బ్యాట్
12.గునుకుల నారాయణ	స్వతంత్ర	యాపిల్
13.చెన్నంశెట్టి సోమసుందర్	స్వతంత్ర	బకెట్
14.బొడ్డు కిరణ్‌కుమార్	స్వతంత్ర	బ్లాక్‌బోర్డు
15.మాదాసు సత్యనారాయణ	స్వతంత్ర	గ్లాస్

నరసాపురం (పార్లమెంట్): 21 మంది

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.గూడూరి ఉమా బాల	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
2.భూపతిరాజు శ్రీనివాస వర్మ	బీజేపీ	కమలం
3.బ్రహ్మానంద రావునాయుడు	కాంగ్రెస్	హస్తం
4.సిర్రా రాజు	బీఎస్పీ	ఏనుగు
5.ఓలేటి నాగేంద్ర కృష్ణ	జై భీమ్‌రావ్ భారత్ పార్టీ	–
6.పూర్ణిమ గంజి	రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా	
7.లీలా రామనరేంద్ర మన్నె	పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా	
8.అడబాల శివ	స్వతంత్ర	
9.అద్దేపల్లి వెంకట సుబ్బారావు	స్వతంత్ర	
10.ఆదినారాయణ దుప్పనపూడి	స్వతంత్ర	
11.ఆనంద్ చందులాల్ జాస్తి	స్వతంత్ర	
12.ఉందుర్తి ప్రసన్న కుమార్	స్వతంత్ర	
13. కేత శ్రీను	స్వతంత్ర	
14.గేదెల లక్ష్మణరావు	స్వతంత్ర	
15.గొట్టుముక్కల శివాజీ	స్వతంత్ర	
16.నల్లి రాజేష్	స్వతంత్ర	
17.బలగం నాయకర్	స్వతంత్ర	
18.మేడపాటి వరహాల రెడ్డి	స్వతంత్ర	
19.రామ దుర్గాప్రసాద్ తోలేటి	స్వతంత్ర	
20.రుక్మిణి	స్వతంత్ర	
21.శేఖర్‌బాబు అద్దంకి	స్వతంత్ర	

భీమవరం : 15

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.అంకెన సీతారామ్	కాంగ్రెస్	హస్తం
2.గ్రంధి శ్రీనివాస్	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3.బుగ్గే రేచర్ల	బీఎస్పీ	ఏనుగు
4.అల్లూరి శ్రీనివాసరాజు	పిరమిడ్ పార్టీ	ఫ్లూట్
5.కడియం రామాంజనేయులు	జాతీయ జనసేన	పెన్‌స్టాండ్
6.దండు శ్రీనివాసరాజు	ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్	సింహం
7.వడ్డి కాసులు	భారత చైతన్య యువజన పార్టీ	గన్నా కిసాన్
8.రామాంజనేయులు	నవరంగ్ కాంగ్రెస్ పార్టీ	బక్కెట్
9.బస్వానీపవన్ కుమార్	జైబీమ్‌రావ్ భారత్ పార్టీ	కోటు
10.పులపర్తి రామాంజనేయులు	జనసేన	గాజుగ్లాసు
11.ఏడుకొండలు	స్వతంత్ర	గరాటు
12.గుగ్గిలపు రామకృష్ణ	స్వతంత్ర	విజిల్
13.చమకూరి కుసుమ కుమారి	స్వతంత్ర	బ్యాట్
14.మండవ నాగేశ్వరరావు	స్వతంత్ర	డీజిల్ పంపు
15.మెహర్ మనోహర్	స్వతంత్ర	ఎయిర్ కండీషనర్

ఆచంట : 9

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1. అలూరి చిన్నారావు	బీఎస్‌పీ	ఏనుగు
2. చెరుకువాడ శ్రీరంగనాథరాజు	వైసీపీ	ఫ్యాన్
3. నెక్కంటి సత్యనారాయణ	కాంగ్రెస్	హస్తం
4. పితాని సత్యనారాయణ	టీడీపీ	సైకిల్
5. కాకి శ్యాం కుమార్	జేబీబీపీ	కోటు
6. వెలగల శ్రీనివాసరెడ్డి	జేబీఎన్‌పీ	బ్యాటరీ టార్చి
7. రామోజు పూర్ణ చంద్రశేఖర్	స్వతంత్ర	బ్యాట్స్‌మెన్
8 సికిలే రత్నంరాజు	స్వతంత్ర	ఏడు రేకల కలం పాళి
9అల్లాడి సూర్యభాస్కరరావు	జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ	సిలిండర్

తణుకు : 13

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.కారుమూరి నాగేశ్వరరావు	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
2.ఆరిమిల్లి రాధాకృష్ణ	టీడీపీ	సైకిల్
3.మురళీకృష్ణ సజ్జా	ఇండిపిండెంట్	డిష్ యాంటీనా
4.కుమారి పుప్పాల	ఇండిపిండెంట్	క్యాలిక్యులేటర్
5.కడలి రామారావు	కాంగ్రెసు	హస్తం
6.ఆకుమర్తి ధనుంజయ	బీఎస్పీ	ఏనుగు
7.మామిడిశెట్టి మోహన్	స్వతంత్ర	స్టూల్
8.కోడూరి మోహర్ చైతన్య	స్వతంత్ర	కరెంట్ స్తంభం
9.రాపేటి రమణబాబు	స్వతంత్ర	బకెట్
10.సాకా సురేష్	జైభీమ్‌రావ్ పార్టీ	కోటు
11.కరుటూరి సుబ్బారావు	స్వతంత్ర	గాజు గ్లాసు
12.చిట్టూరి సత్యనారాయణ	స్వతంత్ర	వాల్‌హుక్
13.రామచంద్రరావు కుసంపూడి	స్వతంత్ర	చెత్తబుట్ట

ఉండి : 13

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.కనుమూరు రఘురామకృష్ణరాజు	టీడీపీ	సైకిల్
2.పెన్మెత్స లక్ష్మీనరసింహరాజు	వైసీపీ	ఫ్యాను
3.మల్లిపూడి షర్మిల	బీఎస్‌పీ	ఏనుగు
4.వేగేశ్న గోపాలకృష్ణంరాజు	కాంగ్రెస్	హస్తం
5.అల్లూరి సతీష్‌చంద్రకుమార్	పిరమిడ్ పార్టీ	ఫ్లూట్
6. కడియం సూరిబాబు	నేషనలిస్ట్ జనశక్తి	డ్రిల్‌మిషన్
7.ముదుండి రవివర్మ	అఖిల భారతీయ జనసంఘ్	సితార
8. పెన్మెత్స శివరామరాజు	నీతి నిజాయతీ పార్టీ	కొబ్బరితోట
9.వేటుకూరి వెంకట శివరామరాజు	ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్	సింహం
10.కూనపరాజు వెంకటకృష్ణంరాజు	స్వతంత్ర	బ్యాట్
11. దిడ్ల ప్రేమ్‌కుమార్	స్వతంత్ర	ఉంగరం
12. గాజుల శివ	స్వతంత్ర	విజిల్
13. దండు సతీష్‌రాజు	స్వతంత్ర	సీసీటీవీ కెమెరా

నరసాపురం : 11

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.కానూరి యుబికె ప్రసాద్	కాంగ్రెస్	హస్తం
2.బందెల రాజేంద్ర ప్రసాద్	బీఎస్పీ	ఏనుగు
3.ముదునూరి ప్రసాదరాజు	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
4.ఆకుల వెంకటస్వామి	భారత్ చైతన్య యువజన పార్టీ	చెరుకు రైతు
5.కొల్లి నాయకర్	నవరంగ్ కాంగ్రెస్	బకెట్
6.పాలెపు నాయకర్	జాతీయ జనసేన పార్టీ	పెన్‌స్టాండ్
7.పోతురాజు యాకోబు	జైభీమ్‌రావు భారత్ పార్టీ	కోటు
8.బుర్రా రామకృష్ణ	పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా	ఫ్లూట్
9.బొమ్మిడి నాయకర్	జనసేన	గాజుగ్లాస్
10.కంచర్ల వెంకట రమేష్	స్వతంత్ర	బ్యాట్
11.గాది రవి	స్వతంత్ర	కరెంట్ స్థంభం

పాలకొల్లు : 15

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1.కొలుకులూరి అర్జునరావు	కాంగ్రెస్	హస్తం
2.ఏలియా కొల్లాబత్తుల	బీఎస్పీ	ఏనుగు
3.గుడాల శ్రీహరి గోపాలరావు	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
4.డాక్టర్ నిమ్మల రామానాయుడు	టీడీపీ	సైకిల్
5.పోలిశెట్టి శివకృష్ణ	పిరమిడ్ పార్టీ	ఫ్లూట్
6.బెజవాడ తులసీరావు	జైభారత్ నేషనల్ పార్టీ	టార్చిలైట్
7.అనంత నాగభూషణం	స్వతంత్ర	ఉంగరం
8.కొటికలపూడి ప్రదీప్	స్వతంత్ర	క్యాన్
9.జల్లా వాసు	స్వతంత్ర	లోలకం
10.తానేటి చిన్నఅబ్బులు	స్వతంత్ర	గన్నా కిసాన్
11.తెన్నేటి ప్రసాద్	స్వతంత్ర	పెనం
12.నల్లి రాజేష్	స్వతంత్ర	బక్కెట్
13.పాలపర్తి జాన్‌సన్	స్వతంత్ర	గ్లాసు టంబ్లర్
14.వసంతాల డివి సురేష్	స్వతంత్ర	పెన్‌స్టాండ్
15.సలాది శ్రీరామమూర్తి	స్వతంత్ర	వజ్రం

తాడేపల్లిగూడెం : 13

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1. కొట్టు సత్యనారాయణ	వైసీపీ	ఫ్యాన్
2.మార్నిడి శేఖర్	కాంగ్రెస్	హస్తం
3.పీఎస్ఆర్ కృష్ణ	జైభారత్ నేషనల్ పార్టీ	
4. బూసనబోయిన ఆంజనేయులు	జాతీయ జనసేన పార్టీ	
5 బొలిశెట్టి శ్రీనివాస్	జనసేన పార్టీ	గాజుగ్లాసు
6. బొలిశెట్టి శ్రీనివాసరావు	నవరంగ కాంగ్రెస్ పార్టీ	
7. మరపట్ల రాజు	రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా	
8. మేకా వెంకటేశ్వరరావు	పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా	
9. ఉంగరాల పద్మ	స్వతంత్ర	
10. నడపన అచ్యుత కుమార్	స్వతంత్ర	
11. బొలిశెట్టి రాజేష్	స్వతంత్ర	
12. లంకా ప్రసాద్	స్వతంత్ర	
13. సిరివరపు సింహాచలం	స్వతంత్ర	

గోపాలపురం : 10

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1. తానేటి వనిత	వైసీపీ	ఫ్యాన్
2. సిర్రా భరత్	బీఎస్పీ	ఏనుగు
3. మద్దిపాటి వెంకట్రాజు	టీడీపీ	సైకిల్
4. శోడదాసి మార్టిన్‌లూధర్	కాంగ్రెస్	హస్తం
5. పెనుమాక వెంకటరత్నం	జాతీయ జనసేన	పెన్‌స్టాండ్
6. బాతుల వేణు	ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్	సింహం
7. ములగాల శ్రీనివాసరావు	జై భారత్ నేషనల్ పార్టీ	బ్యాటరీ టార్చ్
8. దొడ్డిగర్ల నాగార్జున	స్వతంత్ర	టీవీ రిమోట్
9.ముక్కవల్లి వెంకటరమణ	స్వతంత్ర	రంపం
10. రాపాక హరీష్	స్వతంత్ర	గొను

నిడదవోలు :12

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1. గుమ్మాపు చిత్రసేను	బీఎస్పీ	ఏనుగు
2. పెద్దిరెడ్డి సుబ్బారావు	కాంగ్రెస్	హస్తం
3. జి.శ్రీనివాసనాయుడు	వైసీపీ	ఫ్యాన్
4.కస్తూరి సత్యప్రసాద్	అలిండియా ఫార్వర్డ్ బ్లాక్	సింహం
5. కొట్టియడ దుర్గ	జాతీయ జనసేన	పెన్‌స్టాండ్
6. కంచర్ల దుర్గేష్	నవరంగ్ కాంగ్రెస్	బక్కెట్
7. కందుల దుర్గేష్	జనసేన	గాజుగ్లాసు
8.పులమల వీరభద్రం	జైభారత్ నేషనల్ పార్టీ	బ్యాటరీటార్చి
9.ముక్కామలవరప్రసాద్	పిరమిడ్ పార్టీ	టెలివిజన్
10. అరిగెల సత్యవరప్రసాద్	స్వతంత్ర	పండ్లబుట్ట
11. వెంకటేశ్వరనాయుడు	స్వతంత్ర	కరెంటు స్తంభం
12. శ్రీనివాసనాయుడు గిద్దా	స్వతంత్ర	హాకీ&బాల్

కొవ్వూరు : 11

అభ్యర్థి పేరు	పార్టీ	గుర్తు
1. అరిగెల అరుణకుమారి	కాంగ్రెస్	హస్తం
2. తలారి వెంకట్రావు	వైసీపీ	సీలింగ్ ఫ్యాన్
3. ముప్పిడి వెంకటేశ్వరరావు	టీడీపీ	సైకిల్
4. బొంతా శ్యాం రవిప్రకాష్	లిబరేషన్ కాంగ్రెస్	బావి
5. ముప్పిడి శేఖర్‌బాబు	నవరంగ కాంగ్రెస్	బక్కెట్
6. శేఖర్‌బాబు కొయ్యా	రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్(సెక్యులర్)	గ్లాస్ టంబ్లర్
7.ఊబా శ్రీకాంత్	స్వతంత్ర	కరెంటు స్తంభం
8. ఆరుగొలను కమల	స్వతంత్ర	ప్రెజర్‌కుక్కర్
9.కొక్కిరిపాటి చినబాబు	స్వతంత్ర	గ్యాస్ సిలిండర్
10.సుజయ్ ప్రవీణ్‌కుమార్	స్వతంత్ర	బ్యాట్
11.బొంతా కిషోర్	స్వతంత్ర	విజిల్

కేరింత..!

ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం తాడేపల్లిగూడెం, గణపవరంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ పర్యటించారు. ఈ సభల్లో యువతీ యువకులు, అభిమానులు ఉత్సాహంగా కేరింతలు కొట్టారు.



గణపవరంలో యువకుల ఉత్సాహం





చిన్నారి సందడి





ఎర్ర జెండాలు ఎగుర వేస్తున్న యువతులు.. సెల్ఫీ తీసుకుంటున్న విద్యార్థిని

ఎవరు గెలిచినా మీదే గెలుపు

జిల్లా స్థాయి కూపన్ నెం.1

పాఠకుని పూర్తి పేరు : ....

డోరు నెంబరు : .... వీధి పేరు : ....

గ్రామం/పట్టణం : .... మండలం : ....

జిల్లా : .... పోస్టల్ పిన్‌కోడ్ : .... ఫోన్ నెం. ....

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని ఒకొక్క అసెంబ్లీ స్థానంలో ఎవరు గెలుస్తారు అనేది, మీరు ఊహించిన అభ్యర్థి ఎదురుగా గడిలో టిక్ ✔ మార్క్ చేయండి.

నియోజకవర్గం పేరు	NDA కూటమి	YSRCP	కాంగ్రెస్	ఇతరులు
1. ఆచంట				
2. పాలకొల్లు				
3. నరసాపురం				
4. భీమవరం				
5. ఉండి				
6. తణుకు				
7. తాడేపల్లిగూడెం				
8. ఉంగుటూరు				
9. దెందులూరు				
10. ఏలూరు				
11. పోలవరం				
12. చింతలపూడి				
13. గోపాలపురం				
14. కొవ్వూరు				
15. నిడదవోలు				
మొత్తం :				

కూపన్ పూర్తి చేసి వెంటనే ఈ దిగువ అడ్రస్‌కు పోస్టు ద్వారా గానీ, పర్సనల్‌గా గానీ పంపే ఏర్పాటు చేయండి

ఆంధ్రజ్యోతి కార్యాలయం : రాచర్ల రోడ్, అలంపురం, తాడేపల్లిగూడెం, పశ్చిమగోదావరి జిల్లా - 534 166.

నేడు మార్లమ్మ జాతర



తాడేపల్లిగూడెం రూరల్, ఏప్రిల్ 29: మోదు గగుంట మార్లమ్మ జాతర మంగళవారం నిర్వ హించనున్నారు. నాలుగు రోజులుగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు, ప్రత్యేక అలంకరణ చేస్తుండగా సోమవారం అమ్మవారికి బలిచేట కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థులు నైవేద్యాలు సమర్పిస్తారు.

రేపటి నుంచి పింఛన్ల పంపిణీ

నరసాపురం రూరల్, ఏప్రిల్ 29: మండలంలోని 28 గ్రామాల్లో 11298 మంది లబ్ధిదారులకు బుధవారం నుంచి ఐదు రోజుల పాటు పింఛన్లు అందించనున్నట్లు ఎంపీడీవో రమణరావు తెలిపారు. బ్యాంకు ఖాతాలు ఉన్న 7874 మందికి పింఛన్ సొమ్ము నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు. 3242 మంది పింఛన్‌దారులకు సచివాలయ సిబ్బంది వెళ్లి పింఛన్ సొమ్మును అందిస్తారన్నారు.

ఆచంట: మే నెలకు సంబంధించి పింఛన్‌లను లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలలోకి జమ చేస్తామని ఎంపీడీవో పి. నరసింహ ప్రసాద్ తెలిపారు. మండలంలో 8258 పింఛన్‌లకు గాను వీటిలో 5711 పింఛన్‌లకు సంబంధించి వారి బ్యాంక్ ఖాతాలలోకి జమ చేస్తామని, మిగిలిన వారికి ఇంటింటికి పంపిణీ చేస్తామని తెలిపారు.

6407 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

నరసాపురం రూరల్, ఏప్రిల్ 29: సబ్ డివిజన్ పరిధిలోని మూడు మండలాల్లో 6407 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వ్యవసాయశాఖ ఏడీఈ డాక్టర్ అనిల్‌కుమారి తెలిపారు. నరసాపురంలో 564 మంది రైతుల నుంచి 3815 మెట్రిక్‌టన్నులు, మొగల్తూరు మండలంలో 155 మంది నుంచి 100 మెట్రిక్ ట్రన్నులు, యలమంచిలి 21 మంది రైతుల నుంచి 1592 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇంకా అక్కడక్కడ కోతలు పూర్తవ్వాల్సి ఉందన్నారు. ఈనెలాఖరు నాటికి నూరుశాతం కోతలు పూర్తవుతుందని ఏడీఈ తెలిపారు.

గోడ పైనుంచి జారిపడి పెయింటర్ మృతి

తాడేపల్లిగూడెం రూరల్, ఏప్రిల్ 29: నిచ్చెన పైనుంచి జారిపడి మెట్లకు తల తగలడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన తాడేపల్లిగూడెం మండలం దండగర్రలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాలు ప్రకారం దండగర్రకు చెందిన పిల్లా సుబ్బారావు (48) ఇంట్లో పెయింట్స్ వేసేందుకు నిచ్చెనతో గోడపైకి ఎక్కి శుభ్రం చేస్తుండగా జారిపడి మెట్లపై పడ్డాడు. తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతనిని తాడేపల్లిగూడెం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే సుబ్బారావు మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు.

ఓటరు స్లిప్‌ల పంపిణీ



ఆచంట, ఏప్రిల్ 29: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఓటరు స్లిప్‌లను బీఎల్‌వోలు ద్వారా ఆయా గ్రామాల్లో పంపిణీ చేస్తున్నారు. పెదమల్లం లంకలో వీఆర్‌వో మిరియాల శేషగిరి ఆధ్వర్యంలో ఓటరు స్లిప్‌లను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఇంకా మండలంలో ఆయా గ్రామాల్లో బీఎల్‌వోలు ఈ స్లిప్‌లను అందజేస్తున్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలని ర్యాలీ



ఆచంట, ఏప్రిల్ 29: ఎంపీడీవో పి.నరసింహ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం నుంచి రామేశ్వరస్వామి సత్రం వరకు ఐసీడీఎస్ అంగన్‌వాడీ వర్కర్‌లు 18 సంవత్సరాలు దాటిన కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ ఓటు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ ఎంపీడీవో, తహసీల్దార్ ఎస్. శ్రీనివాస దొర, ఆర్‌పీవీ రోహిణిదేవి, ఈవోపీఆర్‌డీ మూర్తిబాబు, కార్యదర్శులు , విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్నికల వేళ అప్రమత్తంగా ఉండాలి: ఆర్వో

ఆచంట, ఏప్రిల్ 29: సార్వత్రిక ఎన్నికలు కీలక ఘట్టానికి చేరుకున్న దృష్ట్యా ఎన్నికల యంత్రాంగం విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి. స్వామి నాయుడు అన్నారు. నియోజకవర్గంలోని సహాయ రిటర్నింగ్ అధికారులతో పోలింగ్ స్టేషన్‌ల పరిస్థితిని పరిశీలించారు. నియోజకవర్గంలో మహిళా, దివ్యాంగ ఓటర్లు కోసం మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈవీఎంల కమిషనింగ్ ట్రయల్ కార్యక్రమం స్థానిక ఎంవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్‌లు ఐపీశెట్టి, కె.లక్ష్మి కల్యాణి, ఎంపీడీవోలు పద్మజ, ఎస్. శ్రీనివాసదొర తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ చలి వేంద్రం ప్రారంభం



ఆచంట, ఏప్రిల్ 29: కొడమంచిలి ఆర్యవైశ్య రామాలయం వద్ద ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్‌ఆధ్వర్యంలో సోమవారం మజ్జిగ చలి వేంద్రం ఏర్పాటు చేశారు. వాసవి క్లబ్ జోన్ చైర్మన్ పచ్చిగోళ్ళ సత్యనారాయణమూర్తి చలి వేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘం నేతలు బాలనాగు శ్రీనివాసరావు, కాజా వెంకటేశ్వరరావు, కొల్లేపల్లి సాయిబాబా, కొల్లేపర వెంకన్నబాబు, కాజా రాజా, కొల్లేపర సత్యనారాయణ, కొత్త గుండు సత్యనారాయణ పాల్గొన్నారు.

బాబుతోనే రాష్ట్రాభివృద్ధి

ఆచంట, ఏప్రిల్ 29: అన్నివిధాలా నష్టపోయిన రాష్ట్రాన్ని మరలా తిరిగి బాగు చేయాలంటే అది కేవలం బాబుతో సాధ్యపడుతుందని మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహనరావు అన్నారు. సోమవారం వల్లూరులో పితాని, ఎంపీ అభ్యర్థి వర్మకు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మేనిఫెస్టో వల్ల రాబోయే రోజుల్లో ఈ రాష్ట్ర ప్రజలకు అన్నివిధాలా మేలు జరగడంతోపాటు అభివృద్ధి చెందుతారన్నారు.

మారంపల్లికి దారి చూపరూ..



మారంపల్లి రోడ్డు దుస్థితి

తాడేపల్లిగూడెం రూరల్, ఏప్రిల్ 29: తాడేపల్లిగూడెం మండలం మారంపల్లిని రహదారి సమస్య వెంటాడుతోంది. సాధారణంగా ప్రజలు రోడ్డు వేయండి మహాప్రభో అని మొర పెట్టుకుంటారు. కానీ ఈ గ్రామస్థులు మాత్రం తమకు దారి చూపండి అంటూ వేడుకుంటున్నారు. రైల్వే శాఖ దయతో ఇంతకాలం వారు నిర్మించుకున్న దారిలోనే వస్తున్నారు. ఇటీవల రైల్వే లైన్ విస్తరిస్తామంటూ రైల్వే అధికారులు సర్వేచేసి గ్రామస్థులు ఉపయోగించుకుంటున్న రహదారికి కూడా ట్రాక్ వేస్తాం అని తేల్చేశారు. దీంతో తాత్కాలికంగా ఉపయోగించే రోడ్డును బాగు చేయాలని గ్రామస్థులు కోరగా జనసేన యువత ఆ రోడ్డు బాగు చేసేందుకు ముందుకు వచ్చింది. క్రెడిట్ జనసేన ఖాతాలోకి వెళ్తుందని స్థానిక ప్రజాప్రతినిధులు రూ.1.50 లక్షలతో గోతులు పూడ్చారు. రెండు నెలలు తిరిగే సరికి ఆ రోడ్డు అధ్వానంగా తయారైంది.

పార్టీలో కష్టపడినందుకే ఈ గౌరవం: వర్మ



మోటర్‌సైకిల్ ర్యాలీలో పాల్గొన్న శ్రీనివాసవర్మ

భీమవరం టౌన్, ఏప్రిల్ 29 : నరసాపురం పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేయడానికి వేలకోట్లు ఉన్న వారు సిద్ధంగా ఉన్నప్పటికీ ఒక సామాన్యుడు రాజకీయం చేయగలడని నిరూపించడానికి నరేంద్ర మోదీ తనకు ఈ సీటు కేటాయించారు.. అని నరసాపురం పార్లమెంటు బీజేపీ ఉమ్మడి అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. బీజేపీలో ఒక సామాన్య కార్యకర్తగా ప్రారంభించి అనేక సంవత్సరాలుగా పార్టీలో కష్టపడినందుకు ఈ గౌరవం లభించిందని, అందరి సహకారంతో ఉమ్మడి అభ్యర్థిగా విజయం సాధిస్తానని అన్నారు. పాలకొల్లు క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్ వర్మకు స్వాగతం పలికారు. సమ్మేళనంలో క్షత్రియులను ఉద్దేశించి మాట్లాడుతూ తాను ఈ ప్రాంతానికి చెందిన వాడినని గుర్తు చేశారు. తన అమ్మమ్మ గారి ఊరు జున్నూరు గ్రామం అని, తన నానమ్మ ఊరు భగ్గేశ్వరం గ్రామం అని చెప్పారు. తాను సామాన్య నాయకుడినని తన వద్ద కోట్ల ఆస్తి లేదని, అయితే ప్రజల అభిమానాన్ని మాత్రం సంపాదించి వారి కష్టాల్లో పాలుపంచుకుని, వారి సంక్షేమం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, ప్రజల మనిషిగా ప్రతినిత్యం వారి మధ్యనే తిరుగుతూ వారి కోసం ఎంతో కష్టపడుతున్నారని, ఇది నియోజవర్గంలో ప్రజలందరికీ తెలుసు అని అన్నారు. తాను కూడా అలాగే కష్టపడి ప్రజల కోసం పనిచేస్తానని చెప్పారు. గతంలో కృష్ణంరాజు ఎంపీగా ఎన్నికైనప్పుడు, తరువాత గోకరాజు గంగరాజు పోటీ చేసి గెలిచినప్పుడు తాను జిల్లా అధ్యక్షుడిగా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. 2009లో కూడా తాను బీజేపీ అభ్యర్థిగా నరసాపురం పార్లమెంటు నుంచి పోటీ చేశానన్నారు. క్షత్రియ సామాజిక వర్గం మద్దతు ఇచ్చి విజయానకి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసిందని వర్మ విమర్శించారు. అధిక ధరలు ఇబ్బందులతో ప్రజలు కష్టాలు పడుతున్నారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో సమర్థవంతమైన ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావలసి అవసరం ఉందన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం, మోదీ ఆధ్వర్యంలో ఎండీఏ ప్రభుత్వం ఏర్పడితే ప్రజలు ఎంతో అభివృద్ధి చెందు తారని అన్నారు. పవన్ కల్యాణ్ అభిమానులుగా ఈ నియోజక వర్గంలో జనసేన, వీర మహిళలు ఎంతో ఉత్సాహంతో పనిచేస్తున్నారని అన్నారు. గాంధీ రాజు ఆధ్వర్యంలో ఈ సమ్మేళనం నిర్వహించారు.

గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంటా: అంజిబాబు



అనాకోడేరులో పాదయాత్రచేస్తున్న అంజిబాబు

భీమవరం టౌన్, ఏప్రిల్ 29 : భీమవరం నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంటానని మాజీ ఎమ్మెల్యే, ఉమ్మడి జనసేన పార్టీ అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సాయంత్రం ఎల్‌విఎన్‌పురం, అనాకోడేరు, కొమరాడ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధిని పక్కన పెట్టేయటంతో గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పన కుంటుపడిందన్నారు. గతంలో చంద్రబాబు హయాంలో గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషిచేశారని, తాను పదేళ్ళుగా ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో ఎంతో కృషిచేశానని అన్నారు. తాగునీరు, డ్రైయినేజీ, పారిశుద్ధ్యం సమస్యలు పరిష్కారానికి పూర్తి కృషిచేస్తానని హామి ఇచ్చారు. గ్రామాల్లో సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారానికి తన వంతు కృషిచేస్తానని అన్నారు. రానున్న ఎన్నికల్లో కూటమి విజయం సాధించటం ఖామని ధీమా వ్యక్తం చేశారు. నేడు రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిందని, ఇక ఆ పాలనకు స్వస్తి చెప్పటానికి కూటమి ఏర్పడిందన్నారు. రానున్న రోజుల్లో అన్ని మంచి రోజులేనని అన్నారు. ఈ ఎన్నికల్లో అసెంబ్లీకి గ్లాజుగాసుపై ఓటువేసి గెలిపించాలని, అదే విధంగా నరసాపురం పార్లమెంట్‌కు బీజేపీ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాసవర్మ ఎన్నికల గుర్తు కమలంపై వేసి గెలిపించాలని ఆయన కోరారు. గ్రామాల్లో అంజిబాబు ప్రచారం చెయ్యటంతో పాటు ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.





రెడ్డి సంఘం ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న బొలిశెట్టి శ్రీనివాస్.. పవన్ సభకు తరలుతున్న శ్రేణులు

సమస్యల పరిష్కారానికి కృషి: బొలిశెట్టి

పెంటపాడు, ఏప్రిల్ 29: నియోజకవర్గంలో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పెంటపాడులో రెడ్డి సామాజిక వర్గం ఆత్మీయ సమ్మేళనంలో అయన మాట్లాడుతూ స్థానిక మంత్రి కొట్టు సత్యనారాయణ కారణంగా నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గత ఎన్నికలలో రెడ్డి కులస్థులంతా కలసికట్టుగా కొట్టు విజయానికి కృషి చేశారని, ఎన్నికలు అయిన తర్వాత ఆయన వారిని పట్టించుకోలేదన్నారు. కులమతాలకతీతంగా నియోజకవర్గంలో పాలన సాగిస్తానన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పెంటపాడులో దీర్ఘకాలికంగా ఉన్న డంపింగ్ యార్డ్, తాగునీరు తదితర సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రెడ్డి కులస్తులకు ఎల్లప్పుడూ అండదండగా ఉంటానని హామీ ఇచ్చారు. మాజీ కౌన్సిలర్ మేడపాటి చెల్లారెడ్డి, ఉమ్మడి జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు ద్వారంపూడి వేణుగోపాలరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నల్లమిల్లి చినగోపిరెడ్డి, కొవ్వూరి లక్ష్మణరెడ్డి, కొవ్వూరి గోపాలకృష్ణారెడ్డి, కొవ్వూరి బులి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పవన్ సభకు భారీగా తరలిన జనం

పెంటపాడు, ఏప్రిల్ 29: తాడేపల్లిగూడెంలోని గొల్లగూడెం సెంటర్ రామాలయం వద్ద నిర్వహించే జనసేన అధినేత పవన్‌కల్యాణ్ బహిరంగ సభకు టీడీపీ మండల అధ్యక్షుడు కిలపర్తి వెంకట్రావు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు భారీగా తరలి వెళ్లాయి. మండలంలోని అన్ని గ్రామాల నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీ శ్రేణులు మోటార్ సైకిళ్ళపై భారీ ర్యాలీ గా సభా స్థలికి తరలి వెళ్లాయి.

విచ్ఛిన్న శక్తుల్ని తరిమి కొడదాం

తాడేపల్లిగూడెం రూరల్, ఏప్రిల్ 29: రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను, ప్రజల జీవన విధానాన్ని విచ్ఛిన్నం చేస్తున్న జగన్ సర్కారును తరిమికొడదామని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. చినతాడేపల్లిలో టీడీపీ మండల అధ్యక్షుడు పరిమి రవికుమార్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో సినీ కొరియోగ్రాఫర్ జాని మాస్టర్ పాల్గొన్నారు.





పోడూరులో ప్రచారం నిర్వహిస్తున్న వెంకటేశ్వరీదేవి, పితాని నాగస్వాతి.. పెనుగొండలో టీడీపీ నాయకుల ప్రచారం

కూటమి ప్రభుత్వంలో మహిళలకు పథకాలు

పోడూరు, ఏప్రిల్ 29: రానున్న టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వంలో మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అమలు కానున్నాయని నరసాపురం ఎంపీ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాసవర్మ సతీమణి భూపతిరాజు వెంకటేశ్వరీదేవి, ఆచంట టీడీపీ కూటమి అభ్యర్థి పితాని సత్యనారాయణ కోడలు నాగస్వాతి అన్నారు. పోడూరులో సోమవారం కూటమి శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వీరు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగిపోయి మహిళలు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే మహిళలకు అందించే సంక్షేమ పథకాలను వివరించారు. కూటమి ప్రభుత్వంలోనే మహిళాభ్యున్నతి జరగనుందన్నారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ రుద్రరాజు సుజాత, కుచ్చర్లపాటి భారతి, వర్ధనపు రాజమణి, కడలి నాగలక్ష్మి పాల్గొన్నారు. అలాగే పెనుమంట్ర మండలం జుత్తిగలో కూడా నాగస్వాతి ప్రచారం చేశారు.

పితాని తనయుడి ప్రచారం

పెనుగొండ, ఏప్రిల్ 29: రాష్ట్ర అభివృద్ధి కోసం టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు , జనసేన అధినేత పవన్ కల్యాణ్‌లు కష్టపడుతున్నారని ప్రతీ ఒక్కరూ ఓట్లు వేసి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని పితాని తనయుడు భాను అన్నారు. సోమవారం పెనుగొండలోని సీతారామపేటలో ఇంటింటికి పర్యటించి ఓట్లను అభ్యర్థించారు. సర్పంచ్ నక్కా శ్యామలా సోని శాస్త్రి, కటికిరెడ్డి నానాజీ, మండా ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు పితాని బైక్ ర్యాలీ

ఆచంట, ఏప్రిల్ 29: టీడీపీ కూటమి అభ్యర్థి పితాని ఆధ్వర్యంలో మంగళవారం భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ బైక్ ర్యాలీలో పితానితోపాటు నరసాపురం ఎంపీ భూపతిరాజు శ్రీనివాస వర్మ కూడా పాల్గొననున్నారు. ఈ బైక్ ర్యాలీ ఉదయం 8 గంటలకు సిద్ధాంతం నుంచి ప్రారంభమై అక్కడి నుంచి రామన్నరపాలెం, వడలి, పెనుగొండ, మార్టేరు, తూర్పుపాలెం, ఆచంట, ఎ. వేమవరం, పోడూరు, కవిటం, నెలమూరు, ఓడూరు, పెనుమంట్ర, మాముడూరు మీదుగా పోలవరం వరకు జరుతుందని పార్టీ నాయకులు తెలిపారు.





దువ్వలో మహిళతో మాట్లాడుతున్న కృష్ణ తులసి.. అత్తిలిలో అసెంబ్లీ అభ్యర్థి ఆరిమిల్లి, ఎంపీ అభ్యర్థి వర్మ ప్రచారం

అవినీతిలో ఫస్ట్.. అభివృద్ధిలో లాస్ట్

ఇదీ మంత్రి కారుమూరి తీరని ఆరిమిల్లి ఆగ్రహం

తణుకు, ఏప్రిల్ 29: తణుకు నియోజకవర్గంలో మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అవినీతిలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుస్తారని టీడీపీ కూటమి అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. సోమవారం నరసాపురం పార్లమెంటు కూటమి అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస వర్మతో కలసి నియోజకవర్గంలో పలు గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. 2014-19 మధ్య కాలంలో టీడీపీ హయాంలో నియోజవర్గాన్ని అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలిపామని, ఇపుడు అది కాస్తా చివరి స్థానానికి వెళ్లిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అత్తిలి మండలంలోని లక్ష్మీనారాయణపురం, ఉనికిలి, ఆరవెల్లి, మంచిలి, అత్తిలి, కేఎస్ గట్టు గ్రామాల్లో పర్యటించారు. మధ్యాహ్నం రేలంగి, వేల్పూరు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలను కలసి ఓట్లను అభ్యర్థించారు. సాయంత్రం ఇరగవరం మండలంలో ప్రచారం చేశారు.

అరాచక పాలన పోవాలి: కృష్ణ తులసి

తణుకు, ఏప్రిల్ 29: అరాచక పాలన పోయి పనిచేసే ప్రభుత్వం రావాలని టీడీపీ, జనసేన , బీజేపీ కూటమి అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ సతీమణి కృష్ణతులసి అన్నారు. సోమవారం దువ్వలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అసమర్థ ప్రభుత్వాన్ని ఇంటికి పంపి పనిచేసే ప్రభుత్వాన్ని తెచ్చుకుందామని అన్నారు. చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలతో చేకూరే లబ్ధిపై ప్రజలకు వివరించారు. గతంలో రాధాకృష్ణ చేసిన అభివృద్ధే తప్ప మరలా అభివృద్ధి మచ్చుకు కూడా కనిపించలేదని ఆమె ఆరోపించారు. దువ్వ గ్రామాన్ని దత్తత తీసుకుని రాధాకృష్ణ ఎంతో అభివృద్ధి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి ఎందుకు అవసరమో వివరిస్తున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు సిరిశెట్టి వెంకటేశ్వరరావు, శ్రీరాములు, చన్న దాసర స్వామి, కట్టా సుర్యారావు, అనంతలక్ష్మి, ఆలపాటి కాశి, చిక్కాల వేణు, శ్రీని గోపాలం, ముళ్ళపూడి నారాయణ, చేకూరి ప్రసాద్, యన్నమని ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

బేబి కిట్స్ అందజేత

ఆచంట, ఏప్రిల్ 29: మానవత ఆచంట మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం నలుగురు చంటి బిడ్డల తల్లులకు బేబీ కిట్‌లు, పండ్లు, ఔషధాలు అందజేశారు. కార్యక్రమంలో మానవత గౌరవ డైరెక్టర్ కొల్లేపర వెంకన్న బాబు, జిల్లా అధ్యక్షుడు నెక్కంటి శివన్నారాయణ, బొక్కా రామకృష్ణ, వేంద్ర శ్రీనివాస్, కుక్కల లీలా ప్రసాద్, ఆరిమిల్లి శ్రీనివాస్, ఎస్. రామానుజరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తణుకు, ఏప్రిల్ 29: దువ్వ-ఉండి మధ్య టవర్ లైన్ వార్షిక మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల మధ్య విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు డీఈఈ సీహెచ్ రామకృష్ణ తెలిపారు. తణుకు, ఇరగవరం, అత్తిలి, మండలాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగవచ్చని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

వైసీపీ పతనం దళితుల చేతుల్లోనే: నిమ్మల



ప్రచార కరపత్రాలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే నిమ్మల, అంగర

పాలకొల్లు టౌన్, ఏప్రిల్ 29: రాష్ట్రంలో వైసీపీ పతనం దళితుల చేతుల్లోనే ఉందని, జగన్ పాలనకు చరమగీతం పాడేందుకు అందరూ సిద్ధంగా ఉన్నారని పాలకొల్లు టీడీపీ కూటమి అభ్యర్థి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు పట్టణంలోని 10, 11వ వార్డుల్లోనూ, యలమంచిలి మండలం కొంతేరు, కాజవెస్ట్ గ్రామాల్లో సోమవారం అయన టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలనలో దళితులకు ఒరిగిందేమీ లేదన్నారు. ఉన్న పథకాలను రద్దు చేసి దళితులను దగా మోసం చేశారని ఆరోపించారు.

- ఎన్నికల సమయం దగ్గర పడుతోందనీ, టీడీపీ, జనసేన, బీజేపీ సమన్వయ కమిటీ సభ్యులు క్షేత్ర స్థాయిలో ప్రచారం ముమ్మరం చేయాలని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, మాజీఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ కోరారు. పార్టీ కార్యాలయంలో జరిగిన సమన్వయకమిటీ సభ్యుల సమావేశంలో వీరు మాట్లాడుతూ పట్టణం, గ్రామీణ శివారు ప్రాంతాల్లో సైతం అన్నిచోట్లా ఇళ్లకు వెళ్లి ఓటర్లును కలిసి సూపర్ సిక్స్ పథకాలను వివరించాలని సూచించారు.

గెలిపించండి... అభివృద్ధి చేసి చూపిస్తా: నాయకర్



సారవలో ప్రచారం చేస్తున్న నాయకర్, బందారు

నరసాపురం/మొగల్తూరు, ఏప్రిల్ 29: ఈ ప్రాంత వాసిని, ప్రతి సమస్య నాకు తెలుసు, ఈ ఎన్నికల్లో గెలిపించండి, అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న హార్బర్, వారధి నిర్మాణంతో పాటు తీర ప్రాంతంలో ఎక్కడ తాగునీటి సమస్య లేకుండా చూసే బాధ్యత నాదని జనసేన ఉమ్మడి అభ్యర్థి నాయకర్ సోమవారం ప్రచారంలో ప్రజలకు హామీ ఇచ్చారు. పట్టణంలోని 25వ వార్డు, మండలంలోని సారవ, మొగల్తూరు మండలంలోని ముత్యాలపల్లి గ్రామాల్లో మాజీ మంత్రి కొత్తపల్లి, మాజీ ఎమ్మెల్యే బందారు మాధవనాయుడు, టీడీపీ, బీజేపీ ఇన్‌చార్జిలు పొత్తూరి రామరాజు, మేకల సతీష్, చాగంటి చిన్నాలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకర్ మాట్లాడుతూ ఐదేళ్ళల్లో ముదునూరి చేసింది ఏమి లేదు, శంకుస్థాపనలు, వాగ్దానాలతో ప్రజల్ని మభ్యపెట్టారన్నారు. మరోసారి జగన్ అధికారంలోకి వస్తే రాష్ట్రం బిహార్‌గా మారే ప్రమాదం ఉందన్నారు.

చిత్రకళారంగానికి ఆద్యుడు రాజా రవివర్మ



చిత్రకారులను సత్కరిస్తున్న దృశ్యం

భీమవరం టౌన్, ఏప్రిల్ 29 : చిత్ర కళా రంగంలో రాజా రవివర్మ ఆద్యుడని అరసవల్లి ఈశ్వరమ్మ వెంకటాచారి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు అరసవల్లి సుబ్రహ్మణ్యం అన్నారు. ప్రఖ్యాత భారతీయ చిత్ర కారుడు రాజా రవి వర్మ జయంతి సందర్భంగా బీవీ రాజు మున్సిపల్ పార్కు ప్రాంగణంలో ప్రముఖ చిత్రకారులను సత్కరించారు. భీమవరం ది పెయింటర్స్, ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పరిమి రామకృష్ణ, గౌరవ అధ్యక్షుడు గ్రంధి నరసింహమూర్తి, పొన్న రంగారావు, నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి ప్రసంగించారు. చిత్రకారులు ఎస్ఎంవి మూర్తి (పాలకొల్లు), నిమ్మల సాయినాథ్ (కాళ్ళ) ఎ.ఇళయరాజా (తణుకు, కొసన బాస్కరరావు (పాలకొల్లు) , కట్టా మహేష్ (భీమవరం)లను సత్కరించారు.

విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి



అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మెమెంటోలు అందిస్తున్న దృశ్యం

భీమవరం టౌన్,ఏప్రిల్ 29: క్రమశిక్షణ విజయానికి మూలమని, విద్యార్థి దశ నుంచి ఒక లక్ష్యంతో ముందుకు సాగాలని జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ కే ఉమా మహేశ్వరరావు అన్నారు. భీమవరం ఛాంబర్ ఆఫ్ కామర్సు భవనంలో పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన 84మంది విద్యార్థులను సత్కరించారు. భీమవరం ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ జి బాలకృష్ణంరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంవి రమణ, ఎస్ఆర్ కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెవి మురళీ కృష్ణంరాజు, రెడ్ క్రాస్ చైర్మన్ పి.రామభద్రిరాజు, చెరుకువాడ రంగసాయి పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం



ఆకివీడు, ఏప్రిల్ 29: అగ్నికి గడ్డివాము దగ్ధమైంది. సిద్ధాపురంలోని కురుపాక కాలనీకి చెందిన బోడిచర్ల మునలయ్య ఐదు ఎకరాల గడ్డివాము ఇంటి దగ్గర మేటు వేసుకున్నాడు. నిర్లక్ష్యంగా కాల్చిపడేసిన సిగరెట్ వల్లనే గడ్డివాము అంటుకున్నట్లు అగ్నిమాపకశాఖాధికారి నాగేశ్వరరావు తెలిపారు. తాము మంటలు అదుపు చేయడంతో మూడు ఎకరాల గడ్డివాము సేవ్ అయిందన్నారు.

ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలి

భీమవరం టౌన్, ఏప్రిల్ 29 : ప్రైవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలని డీఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ జి.ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్‌లు వారికి ఉండవలసి డాక్యుమెంట్‌లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు. రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేయించని ఆసుపత్రులపై, ల్యాబ్‌లపై చట్టపరమైన చర్యలు ఉంటాయని, ఆసుపత్రికి వచ్చిన రోగికి ఎంత ప్రాధాన్యత ఇస్తామో, అలాగే రక్షణకూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తమ శాఖ వద్ద నమోదు కాని ఆసుపత్రులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు.

మాంటిస్సోరీ స్కూల్ సైన్స్‌ఫెయిర్ విజయోత్సవం

పాలకొల్లు రూరల్, ఏప్రిల్ 29 :మండలంలోని ఉల్లంపర్రులోని మాంటిస్సోరీ స్కూల్ ఇటీవల నిర్వహించిన మెగా సైన్స్‌ఫైయిర్ జాతీయ స్థాయిలో పేరొందిందని ప్రముఖ నటుడు, మోటివేషనల్ స్పీకర్ కేవీ ప్రదీప్ అన్నారు. ఇటీవల స్కూల్ ఆధ్వర్యంలో 623 మందితో సైన్స్ ఫెయిర్ నిర్వహించి ఇండియా బుక్ ఆఫ్‌రికార్డు సాధించిన సందర్భంగా సోమవారం అడబాల గార్డెన్స్ హాల్లో నిర్వహించిన కార్యక్రమానికి ప్రదీప్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులు భవిష్యత్‌లో మరిన్ని ఘనతలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈసందర్భంగా మాంటిస్సోరీస్, సబితా జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు రూ15 లక్షలు విలువైన మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందజేశారు. డైరెక్టర్ ఎంఎస్ వాసు, ఛాంబర్ అధ్యక్షుడు నరసింహారావు, డాక్టర్ ఎం సంజయ్, రోటరీ సభ్యులు ముత్యాల శ్రీనివాస్, ఇమ్మిడిద రాజేష్, పీర్ సాహేబ్, అడబాల వెంకట రమణ, భీమనాదం సత్యనారాయణ, పాల్గొన్నారు.

సమస్యాత్మక కేంద్రాల పరిశీలన



పెనుగొండలో పోలింగ్‌కేంద్రాలను పరిశీలిస్తున్న శైలేష్ కుమార్ సిన్హా

పెనుగొండ, ఏప్రిల్ 29: పోలీసు అబ్జర్వర్ శైలేష్ కుమార్ సిన్హా పెనుగొండలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించుటకు తీసుకోవాల్సిన భద్రతా పరమైన చర్యలు గురించి పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్‌కేంద్రాల్లో మౌళిక వసతులు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పెనుగొండ సీఐ ఎస్. రజనీ కుమార్, ఎస్ఐ షేక్ సుభాని తదితరులు ఉన్నారు.

పంట కాల్వలో గుర్తు తెలియని మృతదేహం

నరసాపురం, ఏప్రిల్ 29: పట్టణంలోని రుస్తుంబాదా వంతెన వద్ద సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తి (45) మృత దేహం కొట్టుకువచ్చింది. స్థానికుల సమాచారంతో పోలీసులు వెలికితీశారు. మృతదేహంపై జీన్స్ ప్యాంట్, గోధుమరంగు గళ్ళ చొక్కా ఉంది. మొహం గుర్తుపట్టలేని విధంగా కనిపించింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ స్వామి తెలిపారు.